
రేపటి నుంచి నాన్‌స్టాప్

రాజధాని బస్సులు

- ఖమ్మం-హైదరాబాద్ మార్గంలో సేవలు

ఖమ్మం ఖానాపురం హవేలి, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 28 నుంచి నాన్‌స్టాప్ కొత్త రాజధాని బస్సులను ఏర్పాటు చేసినట్టు డిపో మేనేజర్ దినేష్ తెలిపారు. ఖమ్మం నుంచి ఎల్‌బీనగర్ వరకు 3గంటల సమయం పడుతుందని, ఫోన్ చార్జింగ్ పాయింట్లు, వాటర్‌బాటిల్స్ ఇస్తామన్నారు. ఖమ్మం నుంచి దిల్‌షుక్‌నగర్ వరకు ఏసీ బస్సులు ఉదయం 4,5,6,7, గంటలకు, మధ్యాహ్నం 4,5,6,7 గంటలకు బయలుదేరుతాయని తెలిపారు. హైదరాబాదు ఎంజీబీఎస్ నుంచి ఖమ్మానికి నాన్‌స్టాప్ సర్వీసులు ఉదయం 5,6,7,8 గంటలకు, మధ్యాహ్నం 4-30 గంటలనుంచి 7-30 గంటల వరకు గంటకు ఒక్కో బస్సు ఉంటుందన్నారు.

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
ఆదివారం, 27 అక్టోబరు 2024

పుస్తక పఠనంతోనే వ్యక్తిత్వ వికాసం

- సెల్‌ఫోన్ మోజులో పఠనంపై ఆసక్తి కనబరచని విద్యార్థులు
- పాఠశాలల్లోనూ కనిపించని ప్రయత్నాలు
- పఠనాసక్తి పెంపునకు కవులు, సాహితీ సంస్థల పరిమిత కృషి
- అభిరుచిని పెంచి, అలవాటు చేస్తేనే సమాజానికి మేలు



సండే స్పెషల్
SUNDAY SPECIAL

'అనగనగా ఒక రాజు.. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు... ఏడుగురు కొడుకులు వేటకు వెళ్లారు... ఏడు చేపలు తెచ్చారు...' ఇలా మొదలయ్యే ఈ కథ కొన్ని దశాబ్దాలుగా తెలుగు ప్రజల నోళ్లలో నానుతూ వస్తోంది. తెలుగు వారితో పాటు ఖండాలు దాటింది.. పిల్లలకు పెద్ద చెప్పే తొలి తెలుగు కథ ఇది. 'చిట్టి చిలకమ్మా.. అమ్మ కొట్టిందా.. తోటకెళ్లావా.. పండు తెచ్చావా... గూట్లో పెట్టావా.. గుటుక్కున మింగావా...' చిన్న పిల్లల నోటికి వచ్చే తెలుగు గేయం ఇది. ఎప్పుడో కొన్ని దశాబ్దాలు, శతాబ్దాల క్రితం రాసిన కథలు, గేయాలు, పద్యాలు మౌఖికంగా ప్రాచర్యం పొంది జన బాహుళ్యంలోకి చొచ్చుకెళ్లాయి. కానీ వర్తమాన కాలంలో బాల సాహిత్యం పుంఖానుపుంఖాలుగా ప్రచురితమవుతున్నా పిల్లలను మాత్రం చేరలేకపోతున్నది. పుస్తక పఠనాన్ని అలవాటు చేసే పరిస్థితులు రోజు రోజుకూ కరువైపోతుండటమే ఇందుకు కారణం. సెల్‌ఫోన్లు, టీవీల మోజులో పిల్లలు సాహిత్య పుస్తకాల వైపు కనీసం చూపు సారించడం లేదు. తల్లిదండ్రులు కూడా వారిని అటువైపు ప్రోత్సహించడం లేదు. ఇక పాఠశాలల్లో సాహిత్య పఠనాభిలాషను పెంచే ప్రయత్నాలే కనిపించడం లేదు. కొందరు సాహిత్యకారులు, సాహిత్య సంస్థలు కృషి జరుపుతున్నా వాటికి అనేక పరిమితులుంటున్నాయి. విజ్ఞానంతో పాటు విలువలను, ఆదర్శాలను పెంపొందింప చేసి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే సాహిత్య పఠనం పిల్లలకు ఎంతో ముఖ్యమని, ఆ అభిరుచిని అలవాటు చేయకపోతే సమాజానికి చేటు తప్పదని సాహిత్యవేత్తలు అంటున్నారు.

-ఆంధ్రజ్యోతి, సత్తుపల్లి

విస్తరించిన 'సుడా'

స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధి విస్తరించింది. ప్రభుత్వ ఆదేశాలతో ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ప్రాంతం 'సుడా' పరిధిలోకి వచ్చింది. ఇప్పటి వరకు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్న సుడా తాజాగా వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు విస్తరించింది. ఈ విస్తరణ పరిపాలన పరంగా ప్రజల సౌకర్యంగా ఉంటే రాజకీయంగా 'సుడా' చైర్మన్‌తో పాటు 14మంది పాలకమండలి పదవులు కీలకం కాబోతున్నాయి. పరిధిని విస్తరించడంతో సుడాపై ఐదు నియోజకవర్గాల ఎమ్మెల్యేల ప్రభావం కనిపించనుంది.



- జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు విస్తరణ
- కామేపల్లి, ఏన్కూరు, కారేపల్లి మండలాలకు మినహాయింపు
- నూతనంగా రెండు మునిసిపాలిటీలు, 17 మండలాల విలీనం
- కొత్త పుంతలు తొక్కనున్న పట్టణాభివృద్ధి
- మౌలిక సౌకర్యాల కల్పనకు మరిన్ని నిధులు
- రియల్ ఎస్టేట్ వెంచర్లపై పెరగనున్న పర్యవేక్షణ
- చైర్మన్, పాలకమండలి పదవులకు ప్రాధాన్యం

ఖమ్మం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గతంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధి అధికంగా ఉండడంతో 'సుడా' వ్యవహారాలన్నీ ఖమ్మం నియోజకవర్గానికే పరిమితమయ్యాయి. పాలేరు సెగ్మెంట్‌కు కొన్ని డైరెక్టర్ పదవులు ఉండేవి. ప్రస్తుతం 'సుడా' చైర్మన్ పదవికి ఖమ్మం నుంచి పలువురు ఔత్సాహికులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు 'సుడా' పరిధి విస్తరించడంతో ఆయా ఎమ్మెల్యేల సిఫారసులు కూడా పాలకమండలిలో కీలకం కాబోతున్నాయి. ఇప్పటి వరకు ఖమ్మం నగర పాలక సంస్థ, వైరా మున్సిపాలిటీతో పాటుగా జిల్లా కేంద్రానికి సమీపంలోని 44 గ్రామ పంచాయతీలు మాత్రమే 'సుడా' పరిధిలో ఉన్నాయి. అభివృద్ధిలో 'సుడా' పాత్ర పెరగటంతో జిల్లా మొత్తం 'సుడా' పరిధిలోకి తీసుకరావటం ద్వారా అర్బన్ ప్రాంతంగా గుర్తింపు వచ్చి పరిశ్రమలు, కర్మాగారాలు రావటానికి వీలవడంతో పాటు, భూముల ధరలు కూడా పెరుగుతాయి. అర్బన్ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో 'సుడా' ప్రాంతాన్ని విస్తరించారు.

2017లో సుడా ఏర్పాటు

2017 అక్టోబరు 17న 'సుడా' ఏర్పాటు చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థతో పాటుగా వైరా మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ 18గ్రామ పంచాయతీలు, కూసుమంచి 2 జీపీలు, ముదిగొండ ఐదు జీపీలు, చింతకాని ఆరు జీపీలు, కొణిజర్ల ఏడు జీపీలు రఘునాథపాలెం ఆరు జీపీలతో 'సుడా' నిర్మాణం జరిగింది. అయితే 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'సుడా' పాలకవర్గాన్ని రద్దుచేసింది. చైర్మన్‌తో పాటుగా 14మంది డైరెక్టర్లు తొలగిపోయారు. జిల్లాలో కామేపల్లి, ఏన్కూరు, కారేపల్లి గిరిజన మండలాలుగా ప్రభుత్వ గుర్తింపు పొందాయి. వీటిని మినహా జిల్లాలోని అన్ని మండలాలను 'సుడా' పరిధిలోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీలకు తోడుగా రఘునాథపాలెం 4, ఖమ్మం రూరల్ 4, తిరుమలాయపాలెం 25, కూసుమంచి 16, నేలకొండపల్లి 23, ముదిగొండ 19, చింతకాని 10, కొణిజర్ల 11, కల్లూరు 23, పెనుబల్లి 17, సత్తుపల్లి 12, వేంసూరు 14, తల్లాడ 19, వైరా 20, బోనకల్ 18, మధిర 20, ఎర్రుపాలెం 24 గ్రామ పంచాయతీలను 'సుడా' పరిధిలోకి తీసుకొచ్చారు. దీంతో 'సుడా' పరిధిలోని గ్రామ పంచాయతీలు ఇక అర్బన్ ప్రాంతాలుగా మారనున్నాయి.

నిధుల వరదే.

ఖమ్మం 'సుడా' పరిధిలో వెంచర్లు, ల్యాండ్ రెగ్యులరైజేషన్(ఎల్‌ఆర్‌ఎస్)తో ప్రతీ సంవత్సరం రూ.వంద కోట్ల వరకు ఆదాయం గతంలో వచ్చింది. ఇప్పుడు ఐదు నియోజకవర్గాలను 'సుడా' పరిధిలోకి తేవడంతో మరింతగా విస్తరించబోతుంది. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో భూముల ధరలు అధికంగా ఉండడంతో ఇక్కడ నిధులు 'సుడా'కు అధికంగా వస్తాయి. అయితే ఈనిధులు వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు సైతం ఖర్చుపెట్టే అవకాశం కలుగుతుంది. దీంతో ఆయా నియోజకవర్గాలకు నిధుల వరద పారనుంది.

అభివృద్ధిపై ఆశలు

భౌగోళికంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విడిపోయినా ఖమ్మం జిల్లా ఏపీ సరిహద్దు ప్రాంతంలో ఉండటంతో ఆంధ్రా నుంచి కూడా పెట్టుబడులు జిల్లాకు వచ్చే అవకాశం ఉంటుంది. 'సుడా' పరిధిలోకి ఇతర నియోజకవర్గాల్లోని పంచాయతీలు కూడా రావడంతో రియల్ వెంచర్లు, లే ఔట్లు, ప్రణాళికాబద్ధంగా జరగనున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో లేఅవుట్లు ఉన్నందున నిబంధనలు పాటించడంలేదు. రోడ్లు, మౌలిక సదుపాయాలు, గ్రీన్‌బెల్టు తీయకుండానే లేఅవట్లు వేస్తున్నందున ఇళ్లు నిర్మించిన తర్వాత ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పుడు 'సుడా' పరిధిలోకి రావడంతో జిల్లా కలెక్టర్ అనుమతితోనే లేఅవుట్లకు అనుమతి రానుంది. మధిర నియోజకవర్గంలోని మండలాల్లో ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటుచేస్తున్నందున ఆంధ్రా నుంచి వచ్చి పెట్టుబడిదారులు పరిశ్రమలు పెడతారన్న ఆశ ఆ ప్రాంత ప్రజల్లో ఉంది.



కొత్తగూడెంలో నిరసన ప్రదర్శనలో పాల్గొన్న కానిస్టేబుళ్ల భార్యలు

ఈ వెట్టిచాకిరీ ఎన్నాళ్లు!?

- 'ఒకే రాష్ట్రం-ఒకే పోలీస్ విధానం' అమలు చేయాలి..
- ఐదేళ్లు ఒకే చోట విధులు నిర్వహించే అవకాశం కల్పించాలి..
- ఐఆర్ 6వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యుల వినతి

వివరాలు : 6లో



ఖమ్మంలో వేద విద్యార్థి సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న పరీక్షాధికారి

వేద యోగ్యతా పరీక్షలు

- హాజరైన 436 మంది విద్యార్థులు, ఉద్దండ ఘనాపాటీలు
- ప్రతిభ చూపిన వారికి ఘనాపాటీ పట్టాల ప్రదానం
- నగరంలో సంస్కృత పదమాధుర్యం... మార్మోగుతున్న వేదపఠనం

వివరాలు : 6లో



ప్రసవం కోసం వస్తే ప్రాణాలే పోయాయి...

పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో తల్లి,బిడ్డ మృతి

ములకలపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి) : ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లిన గర్భిణీ... బిడ్డతో సహా తనువు చాలించింది. తన భార్య మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని భర్త ఆరోపిస్తుండగా, అనారోగ్య కారణాలతో తల్లీబిడ్డలు మృతి చెందారని వైద్యులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే... ఛత్తీస్‌గఢ్ నుంచి వలసవచ్చిన గిరిజనుడు పొడియం దినేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకపల్లి మండలం పాతగంగారంలో నివసిస్తున్నాడు. ఈయనకు భార్య మోతీ(22) కుమారుడు సాగర్(3) ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ వీరు జీవనం సాగిస్తున్నారు. మోతీ రెండోసారి గర్భం దాల్చగా, ప్రసవం కోసం స్థానిక ఆశా వర్కర్ ద్వారా గురువారం పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చేరింది. ఈ మేరకు వైద్యులు పరిశీలించి డెలివరీ చేశారు. అయితే ప్రసవం అనంతరం వెంటనే శిశువు మృతి చెందింది. ఆ తర్వాత అర్ధగంటలోపే తల్లి మోతీ కూడా కన్నుమూసింది. కాగా, సరైన వైద్యం అందకే బిడ్డతో సహా తన భార్య మృతిచెందిందని భర్త దినేష్ విలపిస్తూ తెలిపాడు. కాగా, ఈ విషయంపై పాల్వంచ ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు రాంప్రసాద్‌ను వివరణ కోరగా.. మోతీ గుండె సంబంధిత వ్యాధి వల్ల మృతి చెందిందని తెలిపారు.

నేడు డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

- కలెక్టరేట్‌లో పలు విభాగాల ప్రారంభం
- బోనకల్, ముదిగొండ మండలాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లో వివిధ విభాగాలను ప్రారంభించనున్నారు. కలెక్టరేట్ బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్‌బీఐ. బ్యాంకు, భోజనశాలను ప్రారంభించనున్నారు. డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ డిప్యూటీ సీఎం ప్రారంభించే (మిగతా 6వ పేజీలో)



మధిరలో సబ్‌కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు

సత్వర న్యాయానికే కొత్త కోర్టులు

- దేశంలో కోర్టుల సంఖ్య మరింత పెరగాలి
- ఇరువర్గాల అహం వల్లే కేసుల పరిష్కారంలో జాప్యం
- మధిరకు జిల్లా అదనపు కోర్టు మంజూరీని పరిశీలిస్తాం
- హైకోర్టు న్యాయమూర్తులు శ్రీసుధ, నగేశ్, శరత్

మధిర, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకే కొత్త కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.శ్రీసుధ, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజ శరత్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజ్‌గోపాల్ తెలిపారు. మధిరలో శనివారం సబ్ కోర్టు ప్రారంభించిన అనంతరం కోనాస్ ఫంక్షన్ హాలులో న్యాయాధికారులు, న్యాయవాదులు, పలువురు ప్రముఖులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.

దేశవ్యాప్తంగా మూడున్నర కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అవన్నీ పరిష్కారం కావాలంటే కోర్టుల సంఖ్య పెరగడంతోపాటు అన్ని స్థాయిల్లో సంపూర్ణంగా నియామకాలు జరగాలన్నారు. ప్రస్తుత పరిస్థితిలో గంటకు వంద కేసులు చొప్పున పరిష్కరించగలిగితే, మొత్తం కేసుల పరిష్కారానికి 33 ఏళ్ల పడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఎక్కువ కేసుల్లో 'ఇగోనే' సమస్యగా ఉంటుందని అది వదిలేస్తే వాయిదాలు పడటం తగ్గుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జస్టిస్ నగేష్ తనకు ఎదురైన ఓ అనుభవాన్ని వివరించారు. ఓ కేసులో అన్నాచెల్లెళ్ల కోర్టుకెక్కారని, వారిలో అన్నకు 96 సంవత్సరాలు, ఒక చెల్లెలికి 88, మరో చెల్లెలికి 78 సంవత్సరాలు ఉన్నాయని తెలిపారు. అంత వయస్సులోనూ పట్టువీడకుండా వ్యవహరిస్తున్నారని చెప్పారు. 'ఇగో'ల వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని చెప్పారు. ఈ తరహా కేసులతో పాటు విడాకుల కేసులు 60 వేల నుంచి 70వేల వరకు ఉంటాయని తెలిపారు. గతంలో విడాకుల కేసులు ఏడాదికి 200 నుంచి 250 వరకు వచ్చేవని, కానీ నేడు 3వేల నుంచి 4వేలకు పెరిగాయన్నారు.

మధిరకు జిల్లా అదనపు కోర్టు కావాలి..

మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు మాట్లాడుతూ ఎట్టకేలకు సబ్‌కోర్టు మంజూరిచేసినందుకు న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. (మిగతా 6వ పేజీలో)

సండే స్పెషల్ SUNDAY SPECIAL

పుస్తక పఠనంతోనే.. వ్యక్తిత్వ వికాసం

ప్రస్తుత సాంకేతిక యుగంలో కథలు, గేయాలు ఇతర విషయాలను తెలుసుకునేందుకు పుస్తకాలు అందుబాటులో ఉన్నా నేటి సమాజంలో పుస్తకాలకు చిన్నారులు దూరమవుతున్నారు. మనిషి జీవన గమనాన్ని మార్చుకోవటానికి పుస్తకానికి మించిన సాధనం మరొకటి లేదు. చిన్నారుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పుస్తక పఠనంలో ఆసక్తి పెంచేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు, పలువురు రచయితలు, ఉపాధ్యాయులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



పుస్తకం చదివి ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డులు అందజేసిన దృశ్యం

- పిల్లల్లో అలవాటును పెంచాలి
- అందుబాటులో బాల సాహిత్యం ఉన్నా ఆదరణ కరవు
- సెల్ మోజులో పఠనంపై ఆసక్తి కనబరచని విద్యార్థులు
- పఠనాసక్తి పెంపునకు కవులు, సాహితీ సంస్థల కృషి

సత్తుపల్లి, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బాల సాహిత్యం పిల్లల చెంతకు చేరటానికి అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. బాల సాహిత్యం అంటే పిల్లలకు మక్కువే. బాల సాహిత్యం రాసే వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. పత్రికలు కూడా తమ వంతు బాధ్యతగా బాల సాహిత్యాన్ని ప్రచురించి ప్రోత్సహిస్తున్నాయి. కాని సాహిత్యం పిల్లలు చదివే వాతావరణం బడిలో, ఇంట్లో కానరావటం లేదు.

పఠన పోటీలు

పుస్తకాలు రాయటం, వాటిని ప్రచురించి పంపిణీ చేయటంతో కవులు, రచయిత బాధ్యత పూర్తయిందని భావిస్తారు. ఒకప్పుడు అది ఆచరణీయమైనా వర్తమానంతో రచయితల బాధ్యత ఇంకా మిగిలే ఉంది. చెపుతున్నారు. తాము రాసినవి పిల్లల వద్దకు చేర్చటం, వారిని చదివించి పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేల రూపాయలు వెచ్చించి వందల పుస్తకాలు ముద్రించి పదుల సంఖ్యలో కూడా పిల్లలు చదవక, అందులో ఉన్న కథలు గేయాలను చెప్పలేకపోతే ఆ పుస్తకానికి సార్థకత ఉండదు.

పఠనాసక్తిని పెంచే కార్యక్రమాలు

పిల్లల్లో పఠనాసక్తిని పెంచేందుకు తమిళనాడు ప్రభుత్వం పఠన ఉద్యమాన్ని చేపట్టింది. అక్కడి విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా 37,592 పాఠశాలల్లో మినీ గ్రంథాలయాలను ఏర్పాటు చేసి పుస్తకాలను అందుబాటులో ఉంచి ప్రత్యేక పీరియడ్ కేటాయించింది.

● సత్తుపల్లిలో గత రెండు దశాబ్దాలుగా పిల్లల పఠనా నైపుణ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలు సృజన సాహితీ సమాఖ్య నిర్వహిస్తోంది. యేటా పిల్లలకు శతక పద్య పుస్తకాలు పంపిణీ చేసి చదివించి వారికి పఠన లేఖన పోటీలు నిర్వహిస్తోంది.

● 2016 జులైలో ఇరువురు కవులు తమ పుస్తకాలను పిల్లలచే చదివించి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కవయిత్రి తోకచిచ్చు కుసుమ కుమారి తాను రాసిన కుసుమ సూక్తులు శతకంలోని వంద పద్యాలు నేర్చుకున్న విద్యార్థి నాగవంశీకి పదివేల రూపాయల బహుమతిగా ఇచ్చారు.

● మరో రచయిత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.మధుసూదనరాజు రాసిన తాత చెప్పిన కథలు పుస్తకాన్ని చదివించి ఈ పుస్తకంపై అవధానం చేసిన శ్రీలతకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అందజేశారు.

● సత్తుపల్లి పట్టణానికి చెందినపద్య కవి, విశ్రాంత ఉపాధ్యాయుడు చావా ఉపేంద్రరావు తాను రాసిన ఆంజనేయ శతకాన్ని పూర్తిగా కంఠస్తం చేసిన ప్రైమరీ స్కూలు విద్యార్థులు నలుగురికి రూ.8 వేలు బహుమతిగా ఇచ్చారు.

● ఈ ఏడాది పిల్లల పఠన, లేఖన, సామర్థ్యాలు పెంచటం కోసం వివిధ స్వచ్ఛంద సంస్థలు, వేమన శతక పుస్తకాలు మూడు వేలు ప్రచురించి పంపిణీ చేశారు.

● నవంబరు నెలలో పఠన లేఖన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు నిర్వాహకులు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

● ఖమ్మానికి చెందిన ఉపాధ్యాయురాలు ఉరిమళ్ల సునంద తాను రాసిన పుస్తకాలకు సంబంధించి తెలుగు రాష్ట్రాల చిన్నారుల నుంచి పుస్తక సమీక్షను పోటీలు నిర్వహించారు. చిన్నారులు పంపిన పుస్తక సమీక్షలను తిరిగి పుస్తకంగా ముద్రించారు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ప్రభాకరాచార్యులు ఆధ్వర్యంలో కూడా పిల్లల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

నవంబరులో పఠన, లేఖన కార్యక్రమాలు

బి.మధుసూదనరాజు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత



పిల్లల్లో ఆసక్తిని పెంచే దిశగా వేమన శతకంలో పఠన, లేఖన పోటీలు నిర్వహిస్తున్నాం. ముందుగా మూడు వేల పుస్తకాలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల వద్దకు చేర్చాం. పలు స్వచ్ఛంద సంస్థలు, మండల విద్యాశాఖ సహకారంలో వచ్చే నెలలో పఠన, లేఖన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

గతంలో కార్యక్రమాలు ఫలితాన్నిచ్చాయి...

జి.రామకృష్ణ, సృజన బాధ్యుడు



గతంలో మేం నిర్వహించిన కార్యక్రమాలు ఆశించిన ఫలితాలనిచ్చాయి. చిన్న వయస్సు నుంచే పుస్తక పఠనం అలవరుచుకుంటే పిల్లల మేథస్సు పెరుగుతుంది. ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, రచయితలు చేస్తున్న కృషికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలి. ప్రతీ గ్రామంలో ఇది కొనసాగాలి.

పిల్లలో పఠనాసక్తిని పెంచాలి

ఎన్.రాజేశ్వరరావు, ఎంఈవో, సత్తుపల్లి



విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు వారి వయసుకు తగ్గ ఇతర సాహిత్య పుస్తకాలను చదివే అలవాటును పెంపొందించాలి. ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు పిల్లల్లో పఠనాసక్తిని పెంచాలి. సత్తుపల్లి మండలంలో వేమన శతకం కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో సృజన ఇతర సంస్థలు అమలు చేస్తున్నాయి.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తులు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం మెడికల్ కళాశాలలో పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పారా మెడికల్ బోర్డు వారి నోటిఫికేషన్ ఆధారంగా కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలో డీఎంఎల్‌టీ-30 సీట్లు, డిప్లొమా ఇన్ డయాలసిస్ టెక్నీషియన్-30 సీట్లు భర్తీకి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూప్ ఉత్తీర్ణులు అయిన వారు ఈ నెల 30వ తేదీ లోపు కూడిన దరఖాస్తును ప్రభుత్వ వైద్యకళాశాలలో అందజేయాలన్నారు.

ఘనంగా ప్రారంభమైన మధిర సబ్‌కోర్టు

- మధిర పట్టణానికి 'నల్ల కోటు' కళ


మధిర కోర్టు ప్రారంభిస్తున్న న్యాయమూర్తులు

మధిర, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మధిర సబ్‌కోర్టు (సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు) ప్రారంభోత్సవం శనివారం జిల్లా జడ్జి రాజ్ గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.శ్రీసుధ, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అలాగే నూతనంగా రూ.24 కోట్లతో నిర్మించనున్న రెండు కోర్టుల భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.6 కోట్లతో నిర్మించనున్న రికార్డురూమ్‌కు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి జిల్లాల్లోని పలు కోర్టుల్లో పనిచేస్తున్న 20మంది వరకు జడ్జిలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులకు మధిర జడ్జి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు ఘనంగా స్వాగతం పలికారు. న్యాయమూర్తులను బార్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం తరపున వనమాసూరి, వివిధ సంఘాల వారు ఘనంగా సన్మానించారు. తొలుత జస్టిస్ శరత్ సిరిపురంలో ఆగి పూర్వ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో అదనపు తరగతి గదులతో నిర్మించిన గురుదక్షిణ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ముగ్గురు న్యాయమూర్తులు జమలాపురం వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా ద్వితీయశ్రేణి జడ్జి అబ్రహం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోజడ్ల పుల్లారావు, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, తూములూరి కృష్ణారావు, సుంకు మోహన్‌దాస్, వాసంశెట్టి కోటేశ్వరరావు, కట్టా పూర్ణచంద్రరావు, సి.గోపాల్, సుబ్రహ్మణ్యం, కోట జ్ఞానేష్, తదితరులు పాల్గొన్నారు. కాగా, మధిర సీనియర్ కోర్టు జడ్జిగా అదనపు బాధ్యతలు చేపట్టిన సత్తుపల్లి కోర్టు న్యాయమూర్తి షేక్ మీరా ఖాసిం సాహెబ్ తొలిరోజు 6 కేసులను పరిష్కరించారు.

ఉపాధ్యాయులు సమాజం పట్ల

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం అర్బన్, అక్టోబరు 26: జిల్లాలో నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ.. సమాజం పట్ల బాధ్యత కలిగి నాణ్యమైన విద్యను బోధించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్‌తో ముఖాముఖీ చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో ప్రభుత్వ పథకాలను విద్యార్థుల దరిచేరేందుకు వారధిలా పనిచేయాలని, సంస్కృతి వారసత్వాలను తెలియజేసి పాఠశాల తరగతి గదిలో పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. నూతనంగా ఉద్యోగం సాధించిన స్ఫూర్తితో సమసమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఉద్యోగంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. డీఈవో వెంకటేశ్వరచారి మాట్లాడుతూ.. జిల్లాను విద్యారంగంలో ప్రగతిని ముందువరుసలో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. విద్యా శిక్షణ నిపుణులు ఎన్. సతీష్‌కుమార్, ఎస్‌కే. సైదులు, ఏ. నాగరాజశేఖర్, శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాఠశాల నిర్వహణ, యుడైస్ పోర్టల్, సమగ్ర శిక్షణ అంశాలు, దివ్యాంగ పిల్లలకు బోధన అంశాలు, నాణ్యమైన విద్యను బోధించడం వంటి అంశాలపై వివరించారు.

మహిళా హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- ప్రముఖ జర్నలిస్ట్ వనజ
- నగరంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ సదస్సు


సదస్సులో మాట్లాడుతున్న వనజ

ఖమ్మం లీగల్ అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మహిళా న్యాయవాదులు వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి మహిళా హక్కుల పరిరక్షణకు తోడ్పడాలని ప్రముఖ జర్నలిస్ట్ సి.వనజ అన్నారు. శనివారం ఖమ్మం నగరం బైపాస్‌రోడ్‌లోని సప్తపది ఫంక్షన్‌హాల్లో జరిగిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) రాష్ట్ర తృతీయ సదస్సులో పాల్గొని మాట్లాడారు. మొదటగా ఐలు జెండాను ఆవిష్కరించి మహాసభను ప్రారంభించారు. సదస్సు అధ్యక్షురాలిగా చందాల శైలజ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిసెప్షన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నల్లమల నవీన్ చైతన్య, మీసాల వెంకటేశ్వర్లు, ఐలు నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ బోడేపూడి చంద్రశేఖర ఆజాద్, ఏడునూతన శ్రీనివాసరావు, ఐలు రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసరావు, ఐలు సీనియర్ నాయకులు జక్కంపూడి నాగేశ్వరరావు, వంజాకుల లక్ష్మీనారాయణ, తన్నీరు పాపయ్య వై.నాగేశ్వరరావు, ఐలు మహిళా నాయకురాళ్లు మోతుకూరి వనజ, పి.రామలక్ష్మి, శ్రీలక్ష్మి, ఐలు ఖమ్మం పట్టణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పబ్బతి రామబ్రహ్మం, పి.కిషోర్‌బాబు, బిల్లా శ్రీనివాస్, గద్దల దిలీప్, బిల్లా క్రాంతికుమార్, మాచర్ల నర్సింహారావు, టెంకటి వెంకటేశ్వర్లు, ఖమ్మంబార్ ఉపాధ్యక్షుడు ఉపేంద్రరెడ్డి, జాయింట్ కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కేసులను సత్వరమే పరిష్కరించాలి

హైకోర్టు న్యాయమూర్తి శ్రీసుధ



మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీసుధ

ఖమ్మం లీగల్ అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): కేసులను సత్వరమే పరిష్కరించాలని హైకోర్టు న్యాయమూర్తి, ఖమ్మం పరిపాలన న్యాయాధికారి పి.శ్రీసుధ అన్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్‌ను శనివారం ఆమె సందర్శించారు. బార్ అసోసియేషన్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన విట్నీస్ డిపోసిషన్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లాతో తనకు అనుబంధం ఉందని గతంలో వరంగల్ ట్రిబ్యునల్‌లో న్యాయాధికారిగా పనిచేస్తున్నప్పుడు ఖమ్మానికి కూడా ఇన్‌చార్జ్‌గా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయాధికారులు జి.రాజగోపాల్, అపర్ణ, అర్చనాకుమారి, రాంప్రసాద్, కల్పన, శివరంజని, దీప, మాధవి, శాంతిలత, కార్తీక్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్, న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎం భట్టి

పర్యటన

(5వ పేజీ తరువాయి)

విభాగాలను పరిశీలించారు. బస్ స్టాప్ పరిశీలన అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. కలెక్టరేట్ కు వచ్చే వారి సౌకర్యార్థం కలక్టరేట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనకల్, ముదిగొండ మండలాల్లో..

బోనకల్/ముదిగొండ(ఆంధ్ర జ్యోతి): డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం బోనకల్, ముదిగొండ మండలాల్లో పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. బోనకల్ మండలంలో ఉదయం 11:15 గంటలకు తూటికుంట్ల నుంచి గోవిందాపురం(ఎల్) గ్రామం వరకు వేయనున్న బీటీ రోడ్డుకు, 11:45 గంటలకు బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి వరకు వేయనున్న బీటీ రోడ్డుకు, 12:15 గంటలకు కలకోట- నారాయణపురం రోడ్డు నుంచి ఆళ్లపాడు- నారాయణపురం రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమంతో పాటు గౌడ కులస్థులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేయనున్నారు. 2:15 గంటల నుంచి 2:30 గంటలకు చిరునోముల నుంచి దబ్బాకులపల్లి వరకు వేయనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ముదిగొండ మండలంలోని చిరుమర్రి, ముదిగొండ, వెంకటాపురం, ఎడవల్లి, కట్టకూరు, మాధాపురం గ్రామాల్లో పర్యటించి బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు కోరారు.

వేద విద్యార్థులకు యోగ్యతా పరీక్షలు

- హాజరైన 436 మంది విద్యార్థులు, ఉద్దండ ఘనాపాటీలు
- ప్రతిభ చూపిన వారికి ఘనాపాటీ పట్టాల ప్రదానం
- నగరంలో సంస్కృత పదమాధుర్యం


వేద విద్యార్థులకు యోగ్యతా పరీక్షలు నిర్వహిస్తున్న అర్చకసంఘం

ఖమ్మం సాంస్కృతికం, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి) : దేశ వ్యాప్తంగా వివిధ సంస్కృత పాఠశాలల్లో వేద విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఖమ్మంలో వార్షిక యోగ్యతా పరీక్షలు నిర్వహిస్తుండటంతో ఖమ్మం నగరాన్ని సంస్కృత శోభ ఆవరించింది.. శ్రీజనార్దనానంద సరస్వతిస్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని గాయత్రి సేవా సమితి, స్తంభాద్రి పురోహితసంక్షేమ సంఘం సహకారంతో ఈపరీక్షలను నిర్వహించారు. యోగ్యతను పరీక్షించేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్దండ ఘనాపాటీలు, అవధానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, బ్రాహ్మణ సంఘాల నేతలు, ప్రముఖులు హాజరవటంతో సంస్కృతీ సంప్రదాయాలు గుబాళిస్తున్నాయి.

పరీక్షలో పాల్గొని తమ ప్రావీణ్యం ప్రదర్శించేందుకు తెలంగాణ తోపాటు, ఆంధ్రప్రదేశ్, తదితర ప్రాంతాల్లోని 80 వేద పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 467 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 436 మంది విద్యార్థులు హాజరయ్యారు.. వారి ప్రతిభా పాఠవాలను పరీక్షించి యోగ్యతను నిర్ధారించేందుకు 30 మంది పరీక్షాధికారులు హాజరయ్యారు. ఖమ్మం ఎన్నెస్పీ క్యాంపులోని రామాలయంలో నిర్వహిస్తున్న ఈపరీక్షలలో సామవేదం, యజుర్వేదం, అధర్వణ వేదం, రుగ్వేదాలకు సంబంధించిన ప్రశ్నలను అడుగుతూ వాటికి సమాధానాలను రాబడుతున్నారు. మూలం (ఇంటర్), క్రమాంతం (డిగ్రీ), ఘనాంతం (పీజీ) స్థాయిల్లో విద్యార్థులకు ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. జ్ఞానానంద సరస్వతి ఆధ్వర్యంలో ఈ పరీక్షలను గత 23 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జెక్కి అవధానుల ఆధ్వర్యంలో కృష్ణ యజుర్వేద హోమం నిర్వహించారు. మైనంపల్లి శ్రీనివాసరావు, మద్దులపల్లి దత్తాత్రేయులు, కోదండ రామాచార్యులు, సోమరాజు రాంకిషన్‌రావు, తదితరులు పాల్గొన్నారు. దోర్బల ప్రభాకరశర్మ ప్రసంగించారు. మహిళలు సామూహికంగా గాయత్రి పారాయణం చేశారు. జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతిస్వామి లైవ్ టెలికాస్ట్‌ద్వారా తన ఆశీర్వాదాలను అందజేశారు.

సంస్కృత విద్యావ్యాప్తిని ప్రోత్సహించేందుకే

సంస్కృత విద్యా వ్యాప్తిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా ఒకో ప్రాంతంలో సంస్కృత విద్యార్థుల ప్రతిభా పాఠవాల పరీక్షలను నిర్వహిస్తున్నామని జ్ఞానానంద సరస్వతి కార్యదర్శి బ్రహ్మానంద శర్మ అన్నారు.. 23 ఏళ్ల క్రితం ఆరుగురు విద్యార్థులతో ప్రారంభమైన సంస్కృత విద్య నేడు వందల సంఖ్యకు చేరిందన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మూలం, క్రమాంతం, ఘనాంతం విభాగాల్లో పరీక్షలు నిర్వహించి, ఘనాపాటీ పట్టాలను ప్రధానం చేస్తామన్నారు. సంస్కృత విద్యలో పట్టా సాధించే విద్యార్థులకు దేవాదాయ శాఖ, తిరుపతి, తదితర పెద్ద దేవాలయాల్లో అర్చక సంబంధితవిభాగాల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు.

ఈ వెట్టిచాకిరీ ఎన్నాళ్లు!

- లక్ష్మీదేవిపల్లిలో ప్రధాన రోడ్డుపై బైఠాయించి ఆందోళన



నిరసన వ్యక్తంచేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు

కొత్తగూడెం, అక్టోబర్ 26 (ఆంధ్రజ్యోతి): ఒకే రాష్ట్రం.. ఒకే పోలీస్ విధానల్ అమలు చేయాలని, పోలీస్‌శాఖలో విధుల నిర్వహణలో తమ భర్తలకు వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించాలని, ఐదేళ్లపాటు ఒకే చోట విధులు నిర్వహించేటట్లు చూడాలని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల పోలీస్ విధానాన్ని అనుసరించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెంలోని ఇండియన్ రిజర్వుడ్ (ఐఆర్) 6వ బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు శనివారం లక్ష్మీదేవిపల్లి ప్రధాన రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు.

బెటాలియన్‌కు చెందిన సుమారు 800 మంది కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు, భార్యలు రోడ్డుపైకి వచ్చారు. పెద్దఎత్తున నినాదాలు చేశారు. పోలీస్ శాఖలో ఉద్యోగాల పేరుతో వెట్టిచాకిరి చేయిస్తూ తమ భర్తలను కుటుంబసభ్యుల నుంచి దూరం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. నెలల తరబడి తమ నుంచి దూరం చేస్తూ విధుల నిర్వహణ పేరుతో పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

లక్ష్మీదేవిపల్లి ప్రధాన రహదారిపై ప్లేకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. కొద్దిసేపు అక్కడ నినాదాలతో ఆందోళన నిర్వహించారు. దీంతో మహిళా కానిస్టేబుళ్లు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని రోడ్డుపై బైఠాయించిన మహిళలను పక్కకు తీసుకెళ్లారు. రోడ్డుపై నినాదాలు, బైఠాయింపులు, ఆందోళన చేయవద్దని మహిళా కానిస్టేబుళ్లు సర్దిచెప్పడంతో అక్కడి నుంచి ప్రదర్శనగా వెళ్లిపోయారు.

లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రదర్శనగా కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి మొర్రేడు బ్రిడ్జి, శ్రీనగర్, పాతబస్‌డిపో, గణేష్ టెంపుల్ మీదుగా సూపర్ బజారు, ఎంజీ రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించారు. సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్లకు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారో అదేవిధంగా ఐఆర్ బెటాలియన్‌కు సంబంధించిన కానిస్టేబుల్‌కు విధులు కల్పించాలన్నారు. ఒకే నోటిఫికేషన్.. ఒకే పరీక్ష.. ఒక ఈవెంట్స్ ఒకే యూనిఫామ్ అంటూ నినాదాలతో కూడి ప్ల కార్డులను చేతపట్టుకుని ఆందోళన చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు.

సత్వర న్యాయానికే కొత్త కోర్టులు

(5వ పేజీ తరువాయి)


మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీసుధ, ఇతర న్యాయమూర్తులు

కేసులు, సౌకర్యాల పరంగా మధిరకు అర్హత ఉన్నా రాజకీయ కోణంలో సత్తుపల్లికి తరలి పోయిందని, ఇంత కాలం ఈ ప్రాంత ప్రజలు కోట్లలో నష్టం చవిచూశారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్‌సీ సెసన్స్ కేసులు ఎక్కువగా ఉన్నందున మధిరకు జిల్లా అదనపు కోర్టుమంజూరి చేయాలని కోరారు.

దీనిపై న్యాయమూర్తి జస్టిస్ సుధ మాట్లాడుతూ అవకాశం ఉంటే మధిరకు జిల్లా అధనపుకోర్టు మంజూరి అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సీనియర్ న్యాయవాది సుంకు మోహన్‌దాసును న్యాయమూర్తులు అభినందిస్తూ సత్కరించారు. అలాగే న్యాయమూర్తులందరినీ బార్ సభ్యులు ఘనంగా మెమెంటోలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి.రాజ్ గోపాల్, జిల్లా అధనపు జడ్జి ఎం. శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి షేక్ మీర్ ఖాసిం సాహెబ్, మధిర జడ్జి కార్తీకరెడ్డి, దిత్వీయ శ్రేణి జడ్జి అబ్రహం, సత్తుపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జిల్లాల్లోని పలు కోర్టుల జడ్జిలు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తబస్టాండ్‌లో పర్యావరణహిత మొక్కలు

- క్రోనాకార్పస్ స్థానంలో పొగడ మొక్కలు
- పర్యవేక్షించిన కమిషనర్ అభిషేక్ ఆగస్త్య



మొక్కలు నాటుతున్న కేఎంసీ గార్డెన్ సిబ్బంది

ఖమ్మంసంక్షేమవిభాగం,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి):నీళ్లలేక పోయిన బతుకుతాయని, జంతులు తినవని గతంలో ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లి లారీలకు లారీల క్రోనాకార్పస్ మొక్కలను తెలంగాణకు హరితహారం పథకంలో తరలించారు. రూ. లక్షలు వ్యయం చేసి నగరంలోని ప్రధాన రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బడులు, గుడులు, బస్టాండ్‌లు అనే తేడా లేకుండా నాటారు. అయితే గతేడాదిగా పర్యావరణ పరిరక్షణ ఉద్యమ కారులు క్రోనా కార్పస్ మొక్కలు పర్యావరణానికి హాని చేస్తాయని ఉద్యమించారు. దీంతో నాటి కేఎంసీ అధికారులే తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొత్త బస్టాండ్‌లో క్రోనాకార్పస్ మొక్కలను కమిషనర్ అభిషేక్ ఆగస్త్య ఆధ్వర్యంలో ఇటీవల తొలగించారు. ఆ మొక్కల స్థానంలో పర్యావరణ హితం కోరే పొగడ మొక్కలను నాటారు. శనివారం కేఎంసీ గార్డెన్ ఉద్యోగులతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కొత్త బస్టాండ్‌లో మొత్తం 315 మొక్కలు నాటారు. మొక్కలకు మొక్కలకు మధ్యలో గ్యాప్ ఫిల్లింగ్ కోసం గోల్డెన్ దురందా మొక్కలను ఏర్పాటు చేయనున్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని కమిషనర్ అభిషేక్ ఆగస్త్య పరిశీలించారు. ఎన్విరాన్‌మెంట్ ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌కు బదిలీ

వారం రోజులకే స్థాన చలనం

ఖమ్మంసంక్షేమ విభాగం,అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఆహ్మద్ షఫి ఉల్లాకు బదిలీ జరిగింది. మధిర మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన ఆహ్మద్ షఫి ఉల్లాకు ఈనెల 17న ఖమ్మం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ కావటంతో 18న బాధ్యతలు స్వీకరించారు. తర్వాత అనారోగ్య సెలవ్‌పై వెళ్లేందుకు దరఖాస్తు చేశారు. తర్వాత విధుల్లో కొనసాగుతున్నారు. వారం రోజులుగా కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈలోగా ఆయనకు గ్రేటర్ హైదరాబాద్‌కు బదిలీ కావటం ఖమ్మం నగర పాలక సంస్థలో చర్చనీయాంశంగా మారింది.

కుటుంబ సభ్యుల చెంతకు మహిళ

ఖమ్మంఖానాపురంహవేలిఅక్టోబరు26:(ఆంధ్రజ్యోతి):మతిస్థిమితంలేక తప్పిపోయిన మహిళను శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇటీవల ఖమ్మం ఎఫ్‌సీఐ గోడౌన్స్ కాల్వొడ్డు దగ్గర మతిస్థిమితం లేని మహిళను గుర్తించిన పోలీసులు అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇచ్చారు. ఆయన ఆశ్రమంలో చేర్పించారు. ఆరోగ్యంకుదుటబడ్డాక వివరాలు చెప్పటంతో కర్నూల్లో బంధువులకు సమాచారం ఇచ్చారు. అన్నం శ్రీనివాసరావు, జిల్లా మహిళాశిశు సంక్షేమశాఖ అధికారి రాంగోపాల్‌రెడ్డి అప్పగించారు.

మిగులు కరకట్టకు సరికొత్త డిజైన్లు

- వచ్చేవారంలో ఆమోద ముద్ర
- భద్రాద్రిలో రూ.40 కోట్లకు పెరగనున్న అంచనా వ్యయం
- జూన్ నాటికి పనులు పూర్తయ్యేలా అధికారుల చర్యలు



ఎలివేటెడ్ రోడ్డు నిర్మించే ప్రదేశం ఇదే

భద్రాచలం, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రిలోని కాలనీవాసులకు శాశ్వత వరద ముంపు నుంచి రక్షణ కల్పించేందుకు చేపట్టిన మిగులు కరకట్ట పనులకు సరికొత్త డిజైన్లు రూపొందించడంతో అవి హైదరాబాద్‌లో ఉన్నతాధికారుల ఆమోదానికి పంపారు. తాజాగా సుమారు రూ.40 కోట్లతో అంచనా వ్యయం పెరగనుంది. ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణంతో ప్రస్తుత డిజైన్ స్వరూపం మారనుంది. ఈ క్రమంలో జాతీయ రహదారుల శాఖ ఉన్నతాధికారుల ఆమోదానికి పంపగా రాబోయే వారం రోజుల్లో ఈ నూతన డిజైన్‌కు ఆమోదముద్ర పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంట్రాక్టర్‌కు చెల్లించాల్సిన బిల్లులు కూడా సత్వరమే విడుదల చేసే ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

80 అడుగుల వరద వచ్చినా...

గోదావరి వరదల సమయంలో భద్రాచలం వద్ద 80 అడుగుల వరద నీరు వచ్చినా భద్రాచలంలోని శాంతినగర్, కూనవరం రోడ్డు,సుభాష్‌నగర్ కాలనీల వైపు వరద నీరు రాకుండా ఉండేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. భవిష్యత్తులో పోలవరం బ్యాక్ వాటర్ సమస్య వచ్చినా ఈ ప్రాంతం వారికి ముంపు బెడద లేకుండా చూడాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం నిర్మిస్తున్న మిగులు కరకట్ట డిజైన్‌లో తాజాగా ఎలివేటెడ్ రోడ్డును అదనంగా చేర్చారు. దీంతో విజయవాడ-జగదల్‌పూర్ జాతీయ రహదారిలో భద్రాచలం శివారు ప్రాంతంలో డిజైన్ మార్పులు చోటు చేసుకున్నాయి. ఇందుకు అవసరమైన భూమిని అదనంగా తీసుకుంటున్న స్థలంతో కరకట్ట నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉంటుంది. ఈపనులు 2025 జూన్ నాటికి పూర్తయ్యే అవకాశాలున్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

మార్పులు ఇలా

తొలుత నీటిపారుదలశాఖ అధికారులు 3.4 కి.మీ. కరకట్ట నిర్మాణానికి 33 ఎకరాలు సేకరించారు. ఇందులో 700 మీటర్ల కరకట్ట నిర్మాణం గతంలో చేపట్టాల్సి ఉండగా ఆగిపోయింది. దీంతో నూతనంగా చేపట్టాల్సిన 700 మీటర్ల కరకట్టకు రూ.38 కోట్లతో పనులను చేపట్టారు. అయితే జాతీయ రహదారులశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి జూన్‌లో క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన క్రమంలో పలు మార్పులను స్థానిక అధికారులకు సూచించారు. ఈక్రమంలో గతడిజైన్‌లో మార్పులు చేస్తూ ఎలివేటెడ్ రోడ్డు నిర్మాణం(ఫ్లై ఓవర్ మాదిరిగా) చేపట్టనున్నారు) ఇటీవల జాతీయ రహదారిలో ఏమైనా మార్పులు చేపడితే నూతన డిజైన్ల ఆధారంగా పనులు చేపట్టాల్సి ఉంటుందని అధికారవర్గాలు పేర్కొంటున్నాయి. ఇందుకోసం సుమారు రెండున్నర ఎకరాల స్థలాన్ని సైతం అదనంగా సేకరించి, మరో రూ.40 కోట్లతో అదనపు అంచనాలను పంపినట్లు తెలుస్తోంది. పాత కరకట్ట బేస్ 53మీటర్లు ఉండగా కొత్తగానిర్మిస్తున్నది 65 మీటర్ల వరకు ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కట్ట ఎత్తు గతంలో 12.50 మీటర్లుండగా ఇప్పుడు 13మీటర్లు ఎత్తు ఉండనుంది. భద్రాచలం వద్ద గోదావరి వరద అత్యధికంగా ఇప్పటి వరకు 1986 ఆగస్టులో వచ్చిన 75.6 అడుగులే. దానిని మించి 80 అడుగులు వచ్చినా ఎటువంటి ముంపు ప్రమాదం లేకుండా కరకట్ట నిర్మాణం చేపడుతున్నామని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

వారి త్యాగాల వల్లనే స్వేచ్ఛాజీవనం

- భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్

కొత్తగూడెం, అక్టోబరు25 (ఆంధ్రజ్యోతి): పోలీస అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా శనివారం కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జితేష్ విపాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్ హాజరయ్యారు.సుమారుగా 13కిలోమీటర్లు సైకిల్ తొక్కి విజయవంతం చేశారు. ఏటా ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. వారందర్ని స్మరించుకునేందుకు ఈనెల 21 నుంచి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణగౌడ్, ఓఎస్‌డీ సాయిమనోహర్,కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, సీఐలు, ఆర్‌ఐలు,ఎస్‌ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

పోలీసు కమిషనర్ సునీల్‌దత్

ఖమ్మంక్రైం: పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా సిటీ ఆర్మ్‌డ్ పోలీసుహెడ్‌క్వార్టర్స్‌లో శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. అమరవీరుల జవాన్లను స్మరించుకుంటూ ఈరక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసేందుకు వాలంటీర్‌గా వచ్చిన పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, ప్రజలను సీపీ అభినందించారు. సుమారు 100 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీసీపీలు నరేష్‌కుమార్, ప్రసాదరావు, కుమారస్వామి, ఏసీపీలు రమణమూర్తి, శ్రీనివాసులు, మల్లయ్య, నరసయ్య, సీఐలు రమేష్, ఉదయ్‌కుమార్, బాలకృష్ణ, మోహన్‌బాబు, ఆర్‌ఐలు కామరాజు,శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, డాక్టర్ జితేందర్ పాల్గొన్నారు.



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ, కలెక్టర్



అర్థమయ్యే రీతిలో బోధించాలి: పీవో



పుస్తకాలనందజేస్తున్న పీఓ

దుమ్ముగూడెం అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): గిరిజన విద్యార్థులు చదువుల్లో రాణించేలా ప్రాథమిక స్థాయి నుంచే అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని ఐటీడీఏ పీవో బి రాహుల్ అన్నారు. పాతనారాయణరావుపేటలో గిరిజన పరిషత్ నూతన పాఠశాలను శనివారం ప్రారంభించారు. పిల్లలు చిన్ననాటి నుంచి కోయభాష నేర్చుకునే విధంగా వారికి అవగాహన కల్గించాలని, భాషా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గురించి తల్లిదండ్రులు వారికి తెలియజేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పరిశీలించారు. పుస్తకాలు, పెన్సిళ్లు, విద్యావసర సామాగ్రినందజేశారు. బొజ్జిగుప్పలో పాతకాలపు మట్టితో నిర్మించిన ఇంటిని పరిశీలించి, ఇటువంటి నిర్మాణాన్ని భద్రాచలం ట్రైబల్ మ్యూజియంలోనూ ఏర్పాటు చేయాలని మ్యూజియం ఇన్‌చార్జి వీరస్వామికి సూచించారు. ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఈ హరీష్, ఏఈ రవి, హెచ్‌ఎం శ్రీనివాస్, వార్డెన్ సర్వేశ్వరరావు, గ్రామ పెద్ద కూరం బొర్రయ్య పాల్గొన్నారు.

'కుడ' ఏర్పాటు జీవో 177 జారీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం,అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): కొత్తగూడెం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటి (కుడ) ఏర్పాటుకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం 177 జీవో జారీ చేసిందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. శనివార ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొత్తగూడెం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (కేయూడీఏ) ఏర్పాటుకు జీవో 177 జారీ చేసిందన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు.(కుడ)ఏర్పాటైతే నియోజకవర్గ అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. కేంద్రప్రభుత్వం నుంచి గుర్తింపు ఉంటుందని, పరిశ్రమలు, నిధులు అధికసంఖ్యలో వస్తాయని వివరించారు. కొత్తగూడెం- పాల్వంచ మున్సిపలిటీలను కలిపి కార్పోరేషన్ ఏర్పాటు, జేఎన్‌టీయూ లాగా కేఎస్‌ఎంను ఆటానమస్ యూనివర్శిటీ, 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు, టూరిజం అభివృద్ధికి జూ పార్కు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విమానాశ్రమం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గ్రామాల్లో ఆర్‌వోప్లాంట్ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని, కొత్తగూడెం- పాల్వంచ బైపాస్ రోడ్డు కోసం కోటి రూపాయలు మంజూరు అయ్యాయని వివరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాతం, దుగ్గిరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్,వాసిరెడ్డి మురళీ, పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

చట్టసభల్లో గళమెత్తే అభ్యర్థినే గెలిపించండి

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

ఏన్కూరు, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): నీతి, నిజాయితీ, నిబద్ధతతో ఉపాధ్యాయుల పక్షాన నిరంతరం పోరాడే తనను రెండోసారి త్వరలో జరిగే ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. శనివారం గురుకుల పాఠశాల, కేజీబీవీ, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, రామ్‌చంద్, శ్రీదేవి, రాఘవరావు, శంకరరావు, నరసింహారావు, పుల్లారావు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ ఆత్మీయ సమ్మేళనాలు

- మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పిడమర్తి రవి

వైరా, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా 12శాతం రిజర్వేషన్లు అంతిమ లక్ష్యంగా మాదిగ సమ్మేళనాలు నిర్వహిస్తామని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి ప్రకటించారు. శనివారం వేల్పుల మురళీ అధ్యక్షతన వైరా మునిసిపాలిటీ 14వ వార్డు ఇందిరానగర్ కాలనీలో జరిగిన మాదిగ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన 12 శాతం రిజర్వేషన్ల సాధన కోసం మాదిగ జేఏసీని ఏర్పాటు చేసి తెలంగాణలో గత 12ఏళ్లుగా ఉద్యమిస్తున్నామని తెలిపారు. 30ఏళ్ల మాదిగ ఉద్యమం సుప్రీంకోర్టు తీర్పుతో అంతిమ దశకు చేరిందని, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను జిల్లాల యూనిట్‌గా వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా మాదిగ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని వివరించారు. మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరణ్, మాటే గురుమూర్తి, కొండమీది గోవిందరావు, దేవరకొండ నరేష్, నక్కా మహేష్, ఆదూరి ప్రేమ్‌కుమార్, కాకాటి నర్సింహారావు, పమ్మి దాసు, రాజు, మోదుగు సుధాకర్, శ్రీను, కృష్ణ, కర్లకంటి శ్రీహరి పాల్గొన్నారు.

వైరాలో ఐదువేల క్వింటాళ్లు దాటిన పెసల కొనుగోళ్లు

వైరా, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శనివారం వరకు దాదాపు ఐదు వేల క్వింటాళ్లకు పైగా పెసలు కొనుగోలు చేశారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ప్రారంభించిన పెసలు కొనుగోలు కేంద్రాన్ని నెలరోజుల కిందటే మూసివేశారు. అయితే వైరాలో ఇంకా ఈ కొనుగోలు కేంద్రాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. ఈనెల చివరి వరకు పెసలు కొనుగోళ్లు చేసే అవకాశముంది. క్వింటా ఒక్కింటికి రూ.8,662 చొప్పున పెసలు కొనుగోలు చేస్తున్నారు. ఖమ్మంలోని కొనుగోలు కేంద్రం మూతపడటంతో ఇప్పుడు చింతకాని, బోనకల్ ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు మొత్తం వైరాకు తమ పెసలు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన పెసలుకు సంబంధించి సగం మంది రైతులకు మాత్రమే బ్యాంకుఖాతాల్లో నగదు జమ అయింది. మిగిలిన వారికి కావాల్సి ఉంది.



కొనుగోలు కేంద్రంలో రైతుల తీసుకువచ్చిన పెసలు

కొత్తగూడెం నియోజకవర్గానికి మహర్దశ..!

- భవిష్యత్ అవసరాలే లక్ష్యంగా కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంటల్ అథారిటీ ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న పాల్వంచ-కొత్తగూడెం పట్టణ ప్రజలు

కొత్తగూడెం, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 80శాతం భూభాగం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (యూడీఏ)ల పరిధిలోకి తీసుకువచ్చారు. దీనిలో భాగంగా కొత్తగూడెంలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటుగా మండల కేంద్రమైన సుజాతనగర్ గ్రామపంచాయతీని కలుపుతూ కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) ఏర్పాటు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం 177 జీవోను సైతం విడుదల చేసింది.


మారిన స్వరూపం..

దీంతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా కొత్తగూడెం గ్రేడ్-1 మునిసిపాలిటీ, పాల్వంచ గ్రేడ్-2, సుజాతనగర్ గ్రామపంచాయతీలు ఇక నుంచి కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి పరిధిలోకి వస్తోంది. కొత్తగూడెం పరిధిలో 16.10చదరపు మీటర్లు, 36 వార్డులు, 79,850 మంది ప్రజలు, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 28.38 చదరపు మీటర్ల పరిధిలో ఉన్న 24 వార్డులు, 80,190మంది జనాభా, సుజాతనగర్ గ్రామపంచాయతీ పరిధిలో 28.47 చదరపు మీటర్ల పరిధిలోని 14 వార్డుల్లో 10,654 మంది జనాభాతో విస్తరించి ఉంది. ఈ మూడింటి పరిధిని కలుపుతూ మొత్తం 81.45చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన ఈ ప్రాంతాలను కలుపుతూ ఈ నెల 15వ తేదీన జీవో నెం.177 ద్వారా కొత్తగూడెం అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ (కూడా) గా రూపాంతరం చెందిందని చెప్పవచ్చు.

ఎమ్మెల్యే కూనంనేని కృషి

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం-పాల్వంచ-సుజాతనగర్ పట్టణాలతోపాటుగా చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, విద్యానగర్, రుద్రంపూర్ తదితర ప్రాంతాలను కలుపుతూ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రాలు అందచేసి కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని కోరారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 20 యూడీఏల ఏర్పాటులో భాగంగా కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది.

అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ గ్రామపంచాయతీ ప్రజలు కూడా తమ హర్షాన్ని వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించిందని చెప్పవచ్చు. మరింత అభివృద్ధి నియోజకవర్గం సాధించేందుకు (కూడా) ఏర్పాటు అవకాశం ఏర్పడింది. అయితే ఈ కూడా ఏర్పాటు చేయడం వల్ల ప్రణాళిక బద్ధమైన పట్టణ ప్రగతికి అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్ర నిధుల ద్వారా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేసే అవకాశం మరింతగా ఉంటుంది. పట్టణ ప్రాంతాలతోపాటుగా గ్రామీణ ప్రాంతాన్ని యూడీఏ పరిధిలోకి తీసుకురావడం ద్వారా అయా ప్రాంతాల్లో పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో పెద్ద ఎత్తున గృహనిర్మాణాలు చేపట్టే వీలు ఉంటుందని చెప్పవచ్చు. ల్యాండ్ కూలింగ్ ద్వారా మునిసిపాలిటీశాఖ లే అవుట్ వేసి పేదలక సరసమైన ధరలతో ఇళ్ల స్థలాలుకేటాయించే అవకాశం ఉంది. ఆస్తి పన్నులతో పాటుగా లేఅవుట్‌చార్జిలు, బిల్డింగ్‌చార్జీలు, రిజిస్ట్రేషన్‌చార్జీల ద్వారా అధికంగా ఆదాయం లభించి వివిధ అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని చెప్పవచ్చు. నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెంలో దక్షిణభారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిన సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయం కూడ కొత్తగూడెం పట్టణంలో ఉండటంతోపాటు కొత్తగూడెం పరిసర ప్రాంతాలు ఓపెన్‌కాస్టు, అండర్ గ్రౌండ్ బొగ్గుబావులు ఉండటం ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులు, ఉద్యోగులు ఉండటంతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత అవకాశం కలుగుతుంది. దీంతోపాటుగా పాల్వంచ మున్సిపాలిటి పరిధిలో విద్యుత్‌కర్మాగారామైన కేటీపీఎస్ సంస్థ ఉండటం వల్ల ఆ ప్రాంతం కూడా మరింత అభివృద్ధి సాధించేందుకు ఉంటుంది. మొత్తం మీద నియోజకవర్గంలో రానున్న కాలంలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రోడ్లు, రహదారులు, పార్కులు, సైడ్‌డ్రైన్లు, సెంట్రల్‌లైటింగ్, భవన సముదాయాలు, కూరగాయల మార్కెట్లు, షాపింగ్‌మాల్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు వీలుంటుందని చెప్పవచ్చు. మొత్తం మీద కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా అభివృద్ధిలో పెద్దపీఠ వేసేందుకు ఆస్కారం ఉంది.



రెండు ద్విచక్రవాహనాల ఢీ: ఒకరి మృతి

వైరా, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరోకరికి తీవ్ర గాయాలైన సంఘటన వైరాలోని జాతీయ ప్రధాన రహదారిపై రవాణాశాఖ కార్యాలయ సమీపంలో శనివారం జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన బొగ్గుల లింగారెడ్డి(72) తన బావమరిది యరమల మధుసూదన్‌రెడ్డి కొత్త ద్విచక్రవాహనం రిజిస్ట్రేషన్ కోసం వైరా వస్తుండగా, తాను కళ్లు చూపించుకొనేందుకు లింగారెడ్డి ఆయన వెంట వైరా వచ్చాడు. ఈ క్రమంలో ఎంవీఐ కార్యాలయానికి వస్తుండగా, వైరా ఐఎంఎల్ డిపోలో తాత్కాలిక హమాలీగా పనిచేస్తున్న పైళ్ల తిరుపతిరావు ద్విచక్రవాహనంపై వెనుకనుంచి వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన లింగారెడ్డిని 108వాహనంలో ఖమ్మం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ప్రమాదంలో తిరుపతిరావుకు స్వల్పగాయాలు

విద్యుత్ స్తంభం మీదపడి ట్రాక్టర్ డ్రైవర్ .....

సత్తుపల్లిరూరల్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ స్తంభం మీదపడి ట్రాక్ట ర్ డ్రైవర్ ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం సత్తుపల్లి మండలం రేగళ్లపాడులో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన సోయం నాగేశ్వరరావు కుమారుడు ఉదయ్‌కిరణ్ (24) దుక్కి దున్నేందుకు ట్రాక్టర్‌తో పొలంలోకి వెళ్లగా ప్రమాదవశాత్తూ విద్యుత్ స్తం భాన్ని ఢీకొట్టాడు. దీంతో స్తంభం ట్రాక్టర్ నడుపుతున్న అతడిపై పడటంతో అ క్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళా రైతు ఆందోళన

బూర్గంపాడు, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇరవెండికి చెందిన గిరిజన మహిళా రైతు రత్తమ్మ శుక్రవారం రాత్రి సమయంలో ఐటీసీ పైపులైను పనులను అడ్డుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం.. గోదావరి నుంచి ఐటీసీ కర్మాగారానికి వేస్తున్న పైపులైను తమ పొలం మీదుగా వేస్తుండగా పరిహారం విషయంలో గత కొన్ని నెలలుగా పనులను అడ్డుకుంటున్నట్లు తెలుస్తోంది. శనివారం పురుగుల మందు డబ్బా చేత పట్టుకుని ఆందోళనకు దిగింది. గత కొన్ని నెలలుగా న్యాయం జరగకపోవడంతో పనులను అడ్డుకున్నా తమకు న్యాయం చేయకుండా రాత్రి సమయంలో తమకు తెలియకుండా పైపులైను పనులు చేస్తూ ఐటీసీ యాజమాన్యం, స్థానిక వ్యక్తులు కొందరు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు న్యాయం చేయకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడాతానని తెలిపింది. విషయం తెలుసుకున్న ఐటీసీ అధికారులు బాధితురాలితో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.





డివిజన్‌లో కంకరతేలిన రహదారులు

రహదారులు అధ్వానం

డివిజన్ విజిట్

- అన్ని ప్రముఖ విద్యాసంస్థలు ఈ ప్రాంతంలోనే
- శరవేగంగా అభివృద్ధి చెందుతున్నా.. అభివృద్ధిలో వెనుకబాటు
- భారీగా ఖాళీస్థలాలు.. వాటిల్లో కంపచెట్లు
- నిధుల్లేక అభ్భిద్ధికి దూరంగా 20వ డివిజన్..

డివిజన్ సమాచారం

పరిధిలోని ప్రాంతాలు: రామచంద్రయ్యనగర్, జీఎస్ నగర్, సాయి నగర్, హనుమాన్‌నగర్, కృష్ణానగర్

డివిజన్ జనాభా: 4వేలు

ఓటర్లు: డివిజన్‌లో 1000 మంది, మమత మెడికల్ కళాశాలలో 3వేల మంది

ఖమ్మంటౌన్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): మూడు ముక్కలుగా విభజించిన ఆ డివిజన్ ఎంతో ప్రాముఖ్యమయింది. మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, ప్రముఖ విద్యాసంస్థలు ఈ డివిజన్‌లోనే ఉన్నాయి. శరవేగంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమస్యలు మాత్రం యధాతధంగా ఉన్నాయి. అధ్వాన రహదారులు, అస్తవ్యస్తమైన డ్రెయినేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇదీ నగనంలోని 20వ డివిజన్ పరిస్థితి. ఈ డివిజన్ పరిధిలోనే మమత మెడికల్ కళాశాల, ఎస్‌బీఐటీ ఇంజనీఇంగ్ కళాశాల, అలాగే మరో రెండు ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయి. శరవేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా పేరు పడ్డా, సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయి.

డివిజన్‌లో సమస్యలివీ

20వ డివిజన్ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పలు సమస్యలు పేరుకున్నాయి. డివిజన్‌ను మూడు ముక్కలుగా విభజించటంతో డివిజన్‌లోని ప్రాంతాల్లో నేరుగా ప్రవేశించే దారులు లేవు. ఎటు వెళ్లాలన్నా ప్రధాన రహదారికి వచ్చి డివిజన్‌లోకి ప్రవేశించాల్సిందే. డిదిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి, కంకర తేలిన రహదారుల దర్శనమిస్తుంటాయి. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో మట్టి రహదారులే ఉన్నాయి. వర్షం వస్తే ఈ రహదారులపై నడవటమే కష్టతరంగా ఉంటుంది. జీఎస్ నగర్‌లో రహదారి నిర్మాణానికి ఎల్ఆర్ఎస్ కింద కోటి రూపాయలు మంజూరు అయినప్పటికీ, కొంతమేర రహదారి నిర్మాణం చేపట్టి ఆపేశారు. ఇక డివిజన్‌లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురుగు ప్రవహించకుండా అలాగే నిలిచి ఉంటున్నది. ఖాళీస్థలాల్లో బ్బడిగా ఉన్న ఖాళీస్థలాల్లో పిచ్చిచెట్లు విపరీతంగా పెరగటమే కాకుండా, మురుగు నిల్వ ఉండి పందులకు ఆవాసంగా మారుతున్నాయి.

జరిగిన అభివృద్ధి ఇదీ

డివిజన్‌లో పట్టణ ప్రగతి నిధులు రూ.71లక్షలతో మున్సిపల్ స్పోర్ట్ పార్కును నిర్మించారు. డివిజన్‌లోని రామచంద్రయ్యనగర్‌లో రూ.70లక్షలతో పార్కులు నిర్మించారు. అలాగే మూడు ప్రాంతాల్లో రూ.35లక్షలతో పట్టణ ప్రకృఇవనాలు నిర్మించారు. గడిచిన ఏడేళ్లలో సుమారు రూ.11కోట్ల వ్యయంతో రహదారులు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టారు. ఇంకా రహదారులు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.



ఖాళీస్థలాల్లో పిచ్చి కంప



గోతులతో అధ్వానంగా ఉన్న రహదారి

డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలి
ఎం శ్రీధర్



డివిజన్‌లో ఖాళీస్థలాలు ఎక్కువగా ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున పిచ్చిమొక్కలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఇక డ్రెయినే జీవ్యవస్థ బాగా లేదు. మురుగునీరు రహదారి పక్కనే నిల్వ ఉంటున్నది. ఖాళీస్థలాల యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నా, ఎటువంటి చర్యలు లేవు. ఖాళీస్థలాలను శుభ్రం చేయటం లేదు. పక్కా డ్రెయినేజీ నిర్మాణాలు లేకపోవటంతో మురుగు సమస్యతో బాధపడుతున్నాం.

రహదారులు అధ్వానం
సీహెచ్ శీనివాసరావు



పేరుకు అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా ఉన్నప్పటికీ రహదారుల అధ్వానంగా ఉన్నాయి. కంకర తేలిన రహదారులు, మట్టిరహదారులు డివిజన్‌లో ఉన్నాయి. పలు రహదారుల్లో నీళ్ల నిలిచి ఉంటున్నాయి. వర్షాకాలంలో రహదారులపై నడవాలంటే ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటున్నది. కొత్త రహదారులను నిర్మించాలని ఎన్నిమార్లు విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవటం లేదు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ డివిజన్‌లో సమస్యలు పరిష్కరించాలి.

నిధులు మంజూరు చేస్తేనే అభివృద్ధి
బిక్కసాని ప్రశాంతి, కార్పొరేటర్



డివిజన్‌లో పలు సమస్యలు ఉన్నాయి.వీటిని పరిష్కరించాలంటే నిధులు అవసరం. నిధులు మంజూరు చేస్తేనే అభివృద్ధిపనులు చేయగలుగుతాం. డివిజన్‌లో డ్రెయిన్లు, రహదారుల నిర్మాణాలకు సుమారు రూ.10 కోట్లు అవసరమవుతాయి. ఈ మేరకు ప్రతిపాదనలు తయారు చేసి, అధికారుల దృష్టికి తీసుకువెళతాం. ప్రతి కౌన్సిల్ సమావేశాల్లో డివిజన్‌లో సమస్యలను ప్రస్తావిస్తున్నాం. డివిజన్‌లో సమస్యలు తీర్చేందుకు నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉంది.

రైతుబజార్ కూరగాయల ధరలు

కూరగాయలు ధరలు
(కిలో ఒక్కంటికి రూపాయల్లో)

టమాటా	48రూ.
వంకాయ	56
గుత్తి వంకాయ	60
బీరకాయ	54
పచ్చిమిర్చి	54
కాకరకాయ	54
బెండకాయ	58
పొట్లకాయ	60
దోసకాయ	54-56
గోరుచిక్కుడు	80
క్యాబేజీ	34
దొండ	40-48
సొరకాయ	36
క్యారెట్	48
క్యాప్సికం	80
ఆలుగడ్డ	40
ఉల్లిగడ్డ	55-60
కోడిగుడ్ల ట్రే (30 గుడ్లు)	160
కొత్తిమీర కట్ట	40

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం మార్కెట్

సినిమా CINEMA

నగరంలో చిత్రాలు..

వినోద:	వెనమ్
శ్రీనివాస:	లగ్గం, వెట్టయాన్
సాయిరాం:	విశ్వం
కేపీఎస్:	వెనమ్
తిరుమల:	దేవర

డివిజన్	కార్పొరేటర్	సెల్‌నెంబర్
1	తేజావత్ హుస్సేన్	98485 29188
2	మలీదు వెంకటేశ్వర్లు	99497 01116
3	మలీదు జగన్	95501 06299
4	దండా జ్యోతిరెడ్డి	98669 25591
5	పల్లెబోయిన భారతి	95538 53111
6	నాగండ్ల కోటేశ్వరరావు	90630 12222
7	దొంగల సత్యనారాయణ	81065 01875
8	లకావత్ సైదులునాయక్	98483 81719
9	షేక్ జాన్‌బీ	77996 85786
10	చావా మాధురి	80968 64444
11	సరిపూడి రమాదేవి	99482 78404
12	చిరుమామిళ్ల లక్ష్మీ	98493 29742
13	కొత్తపల్లి నీరజ	98483 16224
14	కూరాకుల వలరాజు	99498 97577
15	రావూరి కరుణ	92466 63945
16	మేడారపు వెంకటేశ్వర్లు	99126 44608
17	దనాల రాధా	95504 04444
18	మండడపు లక్ష్మీ	98480 18571
19	సీహెచ్ వెంకటనారాయణ	98485 88233
20	వీ ప్రశాంతలక్ష్మీ	98856 92345
21	ఆళ్ల నిరీశ	99487 14489
22	పల్లా రోశిలీనా	76599 87283
23	షేక్ మక్బూల్	98482 38953
24	కమర్తపు మురళీ	98859 74455
25	గోళ్ల చంద్రకళ	99495 29273
26	పునుకొల్లు నీరజ	94901 45220
27	దోడ్డా నాగేశ్వరరావు	88970 28299
28	గజ్జెల లక్ష్మీ	97019 23269
29	కొప్పెర సరిత	98489 41843
30	ముక్కల కమల	98483 04794
31	యర్రా గోపీ	77020 00447
32	డోనవాన్ సరస్వతి	96764 86370
33	తోటా ఉమారాణి	99511 25339
34	రుద్రగాని శ్రీదేవి	98496 34889
35	యల్లంపల్లి వెంకట్రావు	83282 18768
36	పసుమర్తి రామోహ్మన్‌రావు	98487 76665
37	షేక్ ఫాతిమాజోహారా	92465 55786
38	ఆలియా	98482 12872
39	మాధురి ప్రసాద్	98485 32871
40	దాడే అమృతమ్మ	96666 74646
41	కర్నాటి కృష్ణమూర్తి	99082 90555
42	పాకాలపాటి విజయనిర్మల	85001 65089
43	క్లైమెట్	98484 12449
44	పాలేపు విజయ	98669 25900
45	బుడిగెం శ్రీనివాస్	93993 70776
46	కర్నం వైష్ణవి	99668 66937
47	మాట్టేటి ఆరుణ	94403 58041
48	తోట గోవిందమ్మ	98480 15948
49	దుద్దుకూరి వెంకటేశ్వర్లు	98484 20471
50	రాపర్తి శరత్‌కుమార్	94940 43399
51	శీలంశెట్టి రమా	99492 28833
52	బుర్రి వెంకటేశ్వర్లు	99895 70941
53	పగడాల శ్రీవిద్య	94400 05558
54	మిక్కిలినేని మంజు	93969 66478
55	మోతారపు శ్రావణి	82975 49999
56	పగిడిపల్లి రోహిణి	98485 89580
57	మహ్మద్ రఫీదాబేగం	94901 88786
58	దోరేపల్లి శ్వేత	99639 07909
59	బట్టపొతుల లలితారాణి	81878 71700
60	బద్దే నిరంజన్‌కుమార్	99667 72453

కేవీలో 'గ్రాండ్ పేరెంట్స్ డే'

ఖమ్మంస్పోర్ట్స్, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): నగరంలోని కరుణగిరి ప్రాంతంలో గల కేంద్రీయ విద్యాలయ్ సంఘటన్ పాఠశాలలో శనివారం 'గ్రాండ్ పేరెంట్స్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు సుమారు 200 మంది పాఠశాలకు చెందిన విద్యార్థులు అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు హాజరయ్యారు. వారికి పాఠశాల యజమాన్యం మ్యూజికల్‌చైర్ పోటీలను నిర్వహించారు. పోటీలో గ్రాండ్ పేరెంట్స్ ఉత్సాహంగా కేరింతలతో చూపరులను అలరించారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన వారికి పాఠశాల ప్రిన్సిపాల్ కవీంద్రరాయ్ బహుమతులు ప్రదఆనం చేశారు. ఏటా నిర్వహించే ఆనవాయితీలో భాగంగా ఈ ఏడాది కూడా గ్రాండ్ పేరెంట్స్ డేను పెద్ద ఎత్తున నిర్వహించామని పేర్కొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణపై అవగాన

ఖమ్మంఖానాపురంహవేలి అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో జిల్లాలోని బీసీ, ఎంబీసీ కుల సంఘ నాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బీసీ కమీషన్‌చే నవంబరు5న కలెక్టరేట్‌లో ఉదయం 10నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తారని తెలిపారు. బీసీలు వారి అభిప్రాయాలను సమస్యలను ఆరుసెట్లలో వెరిఫికేషన్ ఆఫడవిట్‌తో పాటుగా రూ20 నాన్ జ్యుడీషియల్ స్టాంప్‌పేపర్‌పై తెలుగు, ఆంగ్లం ఏదైనా బాషలలోకమీషన్‌కు అందించాలని తెలిపారు. ఈ సదస్సులో బీసీ సంఘం నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, ఊర్మిళ, లింగయ్య, ఆకుల గాంధీ షకీనా, కృష్ణారావు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట రైతుసంఘం ధర్నా

ఖమ్మంటౌన్,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): రుణమాఫీని తక్షణం పూర్తిచేయాలని సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతుసంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావుపేర్కొన్నారు. ఆగస్టు 15 నాటికే పూర్తి చేస్తామన్న రుణమాఫీ ఇంత వరకు సగం కూడా పూర్తికాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఖమ్మంలో శిక్షణ మంచి అనుభవం

- కేఎంసీ కమిషనర్ అభిషేక్
- శిక్షణ ఐఏఎస్‌లకు తరగతులు



శిక్షణ ఐఏఎస్‌లతో మాట్లాడుతున్న కమిషనర్

ఖమ్మం సంక్షేమవిభాగం,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలో పనిచేయటం పురపాలక పరిపాలనలో మంచి అనుభవం కలుగుతుందని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చిన శిక్షణ ఐఏఎస్‌కు కమిషనర్ అభిషేక్ ఓరియంటేషన్ క్లాస్‌లు తీసుకున్నారు. పురపాలక సంస్థ పరిపాలనలో పారిశుధ్యం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ విభాగాలపై వివరించారు. నగర అభివృద్ధిలో పట్టణ ప్రణాళిక కార్యచరణ, పారిశుధ్యంలో డంపింగ్ యార్డుల నిర్వాహణ, రహదారులు విస్తరణ, పార్కులు నిర్మాణం వంటి అంశాలను వివరించారు. అనంతరం ఖమ్మం నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, పార్కులు, రహదారులు, ట్యాంక్‌బండ్‌లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా చూపించారు.

విద్యార్థులతో మాటామంతి

ఖమ్మం ఖానాపురంహవేలి: నగరంలోని ఎన్ఎస్పీ కాలనీ ప్రభుత్వ పాఠశాలను శనివారం ట్రెయినీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సందర్శించారు. శిక్షణలో భాగంగా పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులతో పాఠశాలలో సౌకర్యాలు, బోధన ఎలా ఉందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్స్ సకాలంలో అందించారా అని విద్యార్థులను అడిగారు. ఈ కార్యక్రమంలో విద్యాశాక జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కేశవపట్నం రవికుమార్, పాఠవాల ప్రధోనోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వన సమారాధనకు తప్పక రండి

- ఉపముఖ్యమంత్రి భట్టిని ఆహ్వానించిన జెఏసీనేతలు



భట్టిని ఆహ్వానిస్తున్న టీఎన్జీవో నాయకులు

ఖమ్మంకలెక్టరేట్,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): నవంబరు3న ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాదన కార్యక్రమానికి హాజరు కావాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లును తెలంగాణా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కోరారు. శనివారం హైదరాబాద్లోని ప్రజా భవన్‌లో రాష్ట్రజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జేఏసీ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, కలిశారు. టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి ముజీబ్, టీజీవో కార్యదర్శి సత్యనారాయణ, అసోసియోట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ భట్టిని కలిసి ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఖమ్మం లో నిర్వహించతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

29న ఎన్రోల్మెంట్ డ్రైవ్

ఖమ్మంకలెక్టరేట్, అక్టోబర్26 (ఆంధ్రజ్యోతి): ఈనెల29న ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి ఎన్ మాధవి తెలిపారు. ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఆయా సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె ప్రకటనలో తెలిపారు. జర్మనీ దేశంలో ఆటోమోటివ్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్, హెవీ మోటార్ వాహన డ్రైవర్, ఆస్సిల్ డంగ్ (అప్రెంటిస్ షిప్)గా పని చేయుటకు నైపుణ్యం గల అభ్యర్థుల కోసం ఈనెల 29న ఖమ్మం ఐ.టి. హబ్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న టాస్క్ ప్రాంతీయ కేంద్రంలో టామ్ కామ్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 9440049645, 9440049013, 9440052592 నెంబర్లలో సంప్రదించాలని ఉపాధికల్పన అధికారి మాధవి ఆ ప్రకటనలో కోరారు.

వ్యక్తి అదృశ్యం

ఖమ్మం క్రైం అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ఖమ్మం వచ్చిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జరిగింది. రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామానికి చెందిన పోలూరి కోటేశ్వరరావు అనారోగ్యంతో నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం చేరాడు. కోటేశ్వరరావు కుమారుడు టీ తీసుకొని వస్తానని చెప్పి బయటకి వెళ్లగా, తిరిగి వచ్చేసరికి అతడు కనిపించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికిన ఆచూకి లభించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నగదు ఇవ్వాలని బెదిరించిన వ్యక్తి అరెస్ట్

ఖమ్మంక్రైం,అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన కొరకొప్పు రామారావు ఇటీవలే నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాల వద్దకు వెళ్లి తను ప్రైవేటు ఉపాధ్యాయుల సంఘ నాయకుడని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో పాఠశాల యాజమాని కౌశిక్ ఫిర్యాదు చేయడంతో శుక్రవారం పోలీసులు కేసున మోదు చేశారు. శనివారం రామారావును అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. రిమాండ్‌కు తరలించినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు.

ఘనంగా ఆర్జేసీ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే



మాట్లాడుతున్న కృష్ణ

ఖమ్మంఖానాపురంహవేలి అక్టోబరు26: (ఆంధ్రజ్యోతి):ఖమ్మంలోని ట్రంక్‌రోడ్‌ని ఆర్జేసీ డిగ్రీ కళాశాల 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాలను ప్రస్తుత విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, గుండాల కృష్ణ అన్నారు. కళాశాల డిగ్రీవిద్యార్థుల ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు శనివారం స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఇన్‌చార్జ్ అంజనేయులు, ఎస్‌బిఐటీ కలాశాల అకడమిక్ డైరెక్టర్ ఏ.వి.వి.శివప్రసాద్, అధ్యాపకులు సునంద పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంటౌన్, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ సిఫారసుతో మంజూరైన రూ.19.16లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జెడ్పీ మాజీచైర్మన్ లింగాల కమల్‌రాజ్‌తో కలిసి తాతా మధుసూదన్ శనివారం 56 మందికి అందచేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో సీఎం సహాయనిధి ద్వారా నిరుపేదల వైద్య ఖర్చుల కోసం లక్షలాది రూపాయలు అందించేవారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పోట్ల శ్రీను, దేరంగుల బ్రహ్మం,ముత్యాల వెంకటప్పారావు, ఖమ్మంరూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్,పాలేరు నియోజకవర్గ నాయకులు ఇంటూరి శేఖర్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ముదిగొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సద్దాం షేక్, సత్తుపల్లి, మధిర, ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రహదారి అక్రమణలు తొలగింపు

ఖమ్మంసంక్షేమవిభాగం,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): రహదారుల పక్కన అక్రమణల తొలగింపుపై ఖమ్మం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు దృష్టి సారించారు. శనివారం గట్టయ్యసెంటర్ నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సెంటర్ వరకు టీడీపీ కార్యాలయం రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన హోర్డింగులు, బోర్డులను తొలగించారు. చిరు వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి వారం ఒక ఖమ్మం నగరంలోని ఒక రహదారి వెంట అక్రమణలను తొలగించేందుకు కార్యచరణ చేస్తున్నామని ఏసీపీ వసుంధర ఆంధ్రజ్యోతికి తెలిపారు.

ప్లాస్టిక్ కాల్చటంపై జరిమానా

ఖమ్మంసంక్షేమవిభాగం,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): రాపర్తినగర్‌లో ఖాళీ స్థలంలో ప్లాస్టిక్ కాల్చటంపై కేఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు స్పందించారు. ప్లాట్ యజమానికి రూ.1,500 జరిమాన విధించారు.

తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

రఘునాథపాలెం,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి):వీవీపాలెం గ్రామ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత శనివారం పర్యటించారు. పల్లెప్రగతి పనులు, వైకుంఠధామము పరిశీలించారు. తడి, పోడి చెత్త సేకరణ తీరును తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. వెర్వేరుగా సేకరించాలని ఆదేశించారు. వీధుల వెంట పారిశుధ్య పనులను తనిఖీలు చేశారు. గ్రామ పంచాయతీలోని రికార్డులను తనిఖీలు చేశారు. రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలని, ట్యాక్స్ కలెక్షన్‌పై దృష్ట సారించాలని, ఈనెల చివరి వరకు 30శాతం, డిసెంబర్ నాటికి 100శాతం పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి భూక్య కృష్ణ ను ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు

రఘునాథపాలెం,అక్టోబరు(ఆంధ్రజ్యోతి):ప్రజాసమస్యలుపరిష్కారానికి సీపీఎం కార్యకర్తలు నిర్విరామంగా పోరాటాలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన రఘునాథపాలెం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. మండల కార్యదర్శి ఎస్ నవీన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, మనోహర్, చింతల రమేశ్, రహీం, వల్లూరి శ్రీనివాస్, కుమార్, నరేశ్, హరి, సక్కుబాయి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సేవాదళ్ కార్యకర్తకు సరైన గుర్తింపు

ఖమ్మం సంక్షేమవిభాగం,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం అఖిల భారత సేవాదళ్ ముఖ్యపాత్ర పోషించిందని, సేవాదళ్‌లో పనిచేసిన ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సేవాదళ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సేవాదళ్‌ను బలోపేతం చేయాలని కోరారు. నవంబరు 20న గాంధీభవన్‌లో సేవాదళ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

ఖమ్మంచర్చికాంపౌండ్అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): విద్యార్థినుల్లో పెరుగుతున్న రక్తహీనత సమస్యను తగ్గించేందుకు మంచి పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందించేందుకు కృషిచేయాలని ప్రముఖ వైద్యులు యలమంచిలిఆ నాగమణి కోరారు. నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశలలో విద్యార్థినీలు-ఆరోగ్య సమస్యలు అనే అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం సెమినార్ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, మాజీ కార్యదర్శి చింతలరమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

హిజ్రాల మధ్య ఘర్షణ

నేలకొండపల్లి,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): శనివారం సాయంత్రం నేలకొండపల్లి కూసుమంచిరోడ్డులో ఖమ్మం, నేలకొండపల్లికి చెందిన హిజ్రాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. దీంతో పోలీసులు 13 మందిపై బైండోవర్ కేసు నమోదు చేశారు. ఖమ్మానికి చెందిన ఏడుగురు నేలకొండపల్లి వచ్చి దీపావళి మామూళ్లు వసూలు చేస్తున్నారు. దీన్ని నేలకొండపల్లికి చెందిన ఐదుగురు హిజ్రాలు వ్యతిరేకించారు. ముదిగొండ ఖమ్మం హిజ్రాల కిందకు వస్తుందని, నేలకొండపల్లికి చెందిన వారు ముదిగొండలో వసూలు చేస్తున్నారని, మేం నేలకొండపల్లి వచ్చి వసూలు చేస్తున్నామని చెప్పారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. అక్కడ ఉన్నవారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి 13 మంది హిజ్రాలను అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించారు. రూ.3లక్షలతో ఒక్కొక్కరిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ సంతోష్ చెప్పారు. ఇటువంటి ఘర్షణలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సంతోష్ హెచ్చరించారు.



ఆంధ్రజ్యోతి
ZONE
ఆదివారం 27 అక్టోబరు 2024
● మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ
● వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు, జూలూరుపాడు
● సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి
వైరా-మధిర సత్తుపల్లి
WYRA, MADHIRA, SATHUPALLY

రోడ్లు ఇలా.. వెళ్లేదెలా?

» ఇబ్బందులు పడుతున్న వాహనదారులు » మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికుల వినతి



గుంతలమయంగా మారిన ముష్టికుంట్ల వెళ్లే రోడ్డు

బోనకల్, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని చొప్పకట్లపాలెం నుంచి ముష్టికుంట్ల ఎస్సీ కాలనీ వరకు గల రహదారి గుంతల మయంగా మారింది. రాయనపేట నుంచి మోటమర్రి గ్రామం వరకు గల రహదారి మార్గం కూడా పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారడంతో రాకపోకలు సాగించడానికి వాహనదారులు నరకయాతన పడుతున్నారు. గ్రామాల నడుమ వేసిన బీటీ రోడ్లు వర్షాలతో పాటు ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీల వలన పూర్తిగా దెబ్బతిన్నాయి. మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద రైల్వేలైన్ పనులు జరుగుతుండడంతో నిత్యం వందలాది లారీలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నాయి. ఓవర్‌లోడ్‌తో కంకర, గ్రావెల్ తోలకాలు జరుగుతుండడంతో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. రోడ్లపై ఉన్న గుంతలలో వాహనాలు దిగబడి ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రయాణం సాగించడానికి నరకయాతన పడుతున్నారు. ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అదే విధంగా రాయనపేట-మోటమర్రి మార్గంలో అధిక లోడ్‌తో వెళ్లే వాహనాల రద్దీని తగ్గించాలని రైతులు, ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైరాలో దర్శనమిస్తున్న కంకర తేలిన రోడ్లు..

వైరా, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): వైరాలోని మధిర-జగ్గయ్యపేట ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిలోని ప్రమాదకర గుంతలను పూడ్చారా..? లేక గుంతల్లో కంకర రాళ్లు పరిచారా..? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చారని సంతోషించాలో లేక పూడ్చిన గుంతల్లోని కంకర రాళ్లు రోడ్డుపైన తేలి ఆడుతూ మరిన్ని ప్రమాదాలకు కారణమవుతుండటంతో ఏంచేయాలో తెలియని భయాందోళనలో ప్రయాణీకులు ఉన్నారు. గుంతలతో ప్రమాదాలు జరుగుతున్నాయని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనం వచ్చిన రోజే ఈ గుంతల్లో కంకరతో కూడిన వెట్‌మిక్స్‌ను పోశారు. అయితే కంకర ఎక్కువ, వెట్‌మిక్స్ తక్కువ కావడంతో రాళ్లు మొత్తం రోడ్డుపైనే పరిచినట్లుగా ఉన్నాయి. జాతీయ ప్రధాన రహదారిలోని క్రాస్‌రోడ్డు వద్ద గుంతల్లో పోసిన కంకర మొత్తం పైన్నే తేలాడుతుంది. మిగిలిన గుంతల్లో పోసిన వెట్‌మిక్స్ నుంచి కంకర విడిపోయి రోడ్డంతా పరిచినట్లుగా తయారైంది. భారీ వాహనాల టైర్ల వెంట కంకర రాళ్లు లేచి రోడ్డు పక్కన నడిచి వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులను గాయపరుస్తున్నాయి. అంతేకాకుండా ద్విచక్రవాహన చోదకులు సైతం కంకరతో కింద పడిపోతూ గాయపడుతున్నారు. అయినప్పటికీ ఆర్‌అండ్‌బీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్లపై ఉన్న కంకరను తొలగించి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



కంకర తేలిన మధిర-జగ్గయ్యపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు

ఆర్టీసీ సమస్యలను పరిష్కరించాలని వినతి



మంత్రి పొన్నంకు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, అక్టోబర్26 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని బస్‌స్టేషన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కలిసి వినతి పత్రం అందించారు. శనివారం హైదరాబాద్‌లోని ఆయన ఛాంబర్‌లో కలుసుకున్న ఎమ్మెల్యే రాగమయి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. దుకాణాలతో పాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్సుల రద్దీ దృష్ట్యా పెంచాలని, బస్టాండ్లలో మౌలిక సదుపాయాలను మెరుగు పరిచి ప్రయాణీకుల అవసరాలను తీర్చాలని కోరారు. అంతకముందు రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటిత శ్రీనివాసరెడ్డి ఛాంబర్‌లో నిర్వహించిన హౌసింగ్ ఆఫీసర్స్ సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి పాల్గొన్నారు.

ముత్యాల కవచాలంకారంలో జమలాపురం శ్రీవారు



పూజలు నిర్వహిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శ్రీసుధ

ఎర్రుపాలెం, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి సర్వాంగాభిషేకం నిర్వహించారు. ముత్యాల కవచ అలంకారంలో స్వామి వారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పంచామృతాలు, సుగంధద్రవ్యాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి ఉత్సవాలను పల్లకీలో ఊరేగించి కల్యాణ వేదిక వద్దకు చేర్చి నిత్యకల్యాణం నిర్వహించారు. భక్తులు పాలు, పొంగళ్లను శ్రీవారికి నివేదించారు. భక్తులు నూ తన వాహనాలకు పూజాది కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. శ్రీవారి ఆలయంతో పాటు భక్తులు ఉపాలయాలను దర్శించుకున్నారు. శ్రీ వారిని దర్శించుకున్న భక్తులకు వేంకటేశ్వరస్వామి అన్నదాన సత్రంలో జమలాపురం ఎన్ఆర్ఐ నన్నపనేని పృథ్వీ చౌదరి జన్మదినం సం దర్భంగా భక్తులకు ఉచిత అన్నదాన వితరణ చేశారు.

జమలాపురం ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి

జమలాపురం ఆలయాన్ని హైకోర్టు న్యాయమూర్తి పి.శ్రీసుధ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి జి.రాజగోపాల్, మధిర కోర్టు న్యాయమూర్తి కార్తీకొరెడ్డి, తహసీల్దార్ ఉషాశారద, సూపరింటెండెంట్ కె.విజయకుమారి, సేవా సమితి నిర్వాహకులు ఎల్వీ నారాయణరెడ్డి, బొచ్చా ప్రసాద్, వి.వెంకటకృష్ణారావు, లీలాకృష్ణ నన్నపనేని రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ అభివృద్ధి

» హైకోర్టు న్యాయమూర్తి కాజా శరత్



భోజన షెడ్డును ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి శరత్

మధిరరూరల్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి) : విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కాజా శరత్ అన్నారు. శనివారం మధిర మండలం సిరిపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న విద్యార్థులు నేడు పలురంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. సిరిపురం గ్రామాన్ని చూస్తే ఆనదంగా ఉందన్నారు. అనంతరం సంఘంనూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థి సంఘం నాయకులు కర్నాటి రాంమోహన్‌రావు, శీలం చెన్నారెడ్డి, లాలయ్య, మురళి, ప్రభాకర్, జీవీ, చావా వేణు, దుంపా వెంకటేశ్వరరెడ్డి, పాల్గొన్నారు. సంఘం నూతన కమిటీ గౌవరాధ్యక్షులుగా రిటైర్డు ప్రిన్సిపాల్ కర్నాటి రాంమోహన్‌రావు, అధ్యక్షులుగా శీలం చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా జీవీ, కార్యదర్శిగా కనపుడి లాలయ్య, కోశాధికారిగా జంగా శ్రీనివాసరావుతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

క్రీడామైదానాల పరిశీలన



మైదానాన్ని పరిశీలిస్తున్న దయానంద్

సత్తుపల్లి, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): సత్తుపల్లిలో త్వరలో నిర్మించనున్న ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం నిర్మాణ స్థలాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం సందర్శించారు. స్థానిక శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల, జేవీఆర్ ప్రభుత్వ కళాశాలల్లోని క్రీడా మైదానాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.

నోట్‌బుక్స్, ప్లేట్లు పంపిణీ

ముదిగొండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం పమ్మి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం సురేష్ రూ.పదివేల విలువైన నోట్‌బుక్స్, ప్లేట్లు, ప్యాడ్లను ఇవ్వగా ఎంఈవో రమణయ్య శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, శాంతి, సురేష్, ఉపాధ్యాయులు షర్మిళ, రమణారెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎంఈవో రమణయ్య

సత్తుపల్లి ఇంటెలిజెన్సీ ఎస్ఐగా సత్యనారాయణకు ఉద్యోగోన్నతి



సత్తుపల్లి, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): వేంసూరు మండలం ఇంటెలిజెన్సీ విభాగంలో ఏఎస్ఐగా పని చేస్తున్న సూర సత్యనారాయణకు సత్తుపల్లి ఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఈయన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేయగా మొదట 1984లో కానిస్టేబుల్‌గా వాజేడులో విధులలో చేరగా 2006లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతిపై కుక్కునూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడి నుంచి 2012లో వేంసూరు మండలంలో ఇంటెలిజెన్సీలో విభాగంలో చేరగా అనంతరం 2016లో ఏఎస్ఐగా పదోన్నతి పొందిన ఆయన సుదీర్ఘ కాలంలో తర్వాత ప్రస్తుతం సత్తుపల్లి నియోజకవర్గానికి ఎస్ఐగా పదోన్నతి పొందారు. కాగా ఖమ్మం రిజినల్ ఇంటెలిజెన్సీ ఆఫీస్‌లో ఆర్ఐవో వెంకన్నబాబు సమక్షంలో జడ్ఐలు వెంకటప్రసాద్, శ్రీనివాసరావు సమక్షంలో పదోన్నతి గుర్తింపు అయిన స్టార్స్‌ను సత్యనారాయణకు ధరింపజేసి అభినందించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్‌లోని పోలీసులు సత్యనారాయణను అభినందించారు.

ఇంటెలిజెన్స్ ఎస్ఐగా రహీమ్‌కు ఉద్యోగోన్నతి



కొణిజర్ల, అక్టోబరు26: కొణిజర్ల మండలం సిద్ధిక్‌నగర్ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన షేక్ రహీమ్ 1984లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించి 40 సంవత్సరాలు పాటు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో పని చేసి ఇంటెలిజెన్స్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ ఎస్ఐగా పదోన్నతి పొందాడు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన రహీమ్‌ను పలువురు అభినందించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి

తల్లాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తాను నల్గొండ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశానని, తన కారును ప్రచార రథంగా వినియోగించానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం తల్లాడ మండలం అన్నారుగూడెం హైస్కూల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగ సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగి పరిష్కారానికి పోరాడే తనను మరోసారి తిరిగి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, తల్లాడ మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్.లాల్‌సయ్యద్, తాళ్లూరి శ్రీనివాసరావు, శారదాదేవి, శ్రీదేవి, రామకృష్ణ, సైదులు, మురళీకృష్ణ, ఇందుప్రియా, స్వరాజ్యలక్ష్మి, రామారావు, రత్నకుమారి పాల్గొన్నారు.

కొణిజర్ల, అక్టోబరు26: ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరోసారి పోటీ చేస్తున్నాను అవకాశం కల్పించండని ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను, కేజీబీవీ పాఠశాలను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, యుటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరస్వామి, మాదాలప్రసాద్, శ్రీనివాస్, కృష్ణారావు, సునిత, గోపినాథ్, శంకర్, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

» ఖమ్మం రూరల్ డీఈ నాగేశ్వరరావు



వైరాలో పొలంబాటలో పాల్గొన్న విద్యుత్ అధికారులు

ముదిగొండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పండ్రేగుపల్లి గ్రామంలోని పొలాల్లో రైతులతో ఖమ్మం రూరల్ డీఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు కెపాసిటర్లను తప్పనిసరిగా వినియోగించాలని, విద్యుత్‌ను పొదుపు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ముదిగొండ ఏఈ శ్రీనివాస్, ఎం.కృష్ణమూర్తి, రమేష్, అమరయ్య, బాలు, శంకర్ పాల్గొన్నారు.

వైరా, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌కో వైరా టౌన్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.సుందర్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని స్టేజీ పినపాక గ్రామంలో శనివారం విద్యుత్‌శాఖ-పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో మాట్లాడి విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను చెక్‌చేసి వేలాడిపడి ఉన్న విద్యుత్ లైన్లను సరిచేశారు. లైన్‌మెన్ కృష్ణయ్య, వీరభద్రం, స్థానిక రైతులు తుమ్మలపల్లి సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు, బోడేపూడి శివాజీ, సత్యం, పాల్గొన్నారు.



ముదిగొండలో పొలంబాటలో పాల్గొన్న విద్యుత్‌శాఖ అధికారులు

పునః ప్రారంభమైన షాదీఖానా నిర్మాణ పనులు



షాదీ ఖానా నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

కల్లూరు, అక్టోబరు 26 కల్లూరు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిన ముస్లింల షాదీఖానా నిర్మాణం పనులు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఎమ్మెల్యే మట్టా రాగమయి చొరవతో శుక్రవారం పునః ప్రారంభమయ్యాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముస్లిం మైనారిటీ శాఖ నుంచి రూ.75 లక్షల అంచనాతో ఈ షాదీఖానా నిర్మాణ పనులు చేపట్టారు. కాగా గత ఏడు నెలల క్రితం నిర్మాణం పనులు నిలిచిపోయాయి. ముస్లిం మత పెద్దలు ఇటీవల ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌ల దృష్టికి తీసుకోవెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఈవిషయాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకోవెళ్లారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయ్యే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ చెప్పడంతో అధికారుల పర్యవేక్షణలో ఎట్టకేలకు షాదీఖానా పనులను పునః ప్రారంభించారు.

హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన కలెక్టర్, పోలీస్ కమిషనర్



న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, పోలీస్ కమిషనర్

మధిర, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): మధిర సబ్‌కోర్టును ప్రారంభించేందుకు శనివారం మధిర వచ్చిన హైకోర్టున్యాయమూర్తులు జస్టిస్ పీ సుధ, జస్టిస్ నగేష్, జస్టిస్ శరత్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ మర్యాద పూర్వకంగా వచ్చి కలిశారు. మధిర బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వసతిగృహంలో వారిని కలిసి పూల బోకేలు, జ్ఞాపికలు అందజేశారు. ఈసందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

ఈకార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఏసీపీ రహమాన్, మధిర సీఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో తల్లాడ విద్యార్థులకు పతకాలు



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

తల్లాడ, అక్టోబరు 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో రాష్ట్రస్థాయి ఇంటర్ స్కూల్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనపరిచి బంగారు, వెండి పతకాలు సాధించారు. అండర్-11 బాయ్స్ డబుల్స్‌లో బాలభారతి విద్యార్థులు కోటగిరి హితేష్ శ్రీరంగా, ఈలప్రోలు హరి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. అండర్ -15బాలికల డబుల్స్‌లో దుగ్గిదేవర ఉజ్వల, షేక్.జవేరియా బంగారు పతకాలు సాధించారు. అండర్-11 బాలుర సింగిల్స్‌లో ఈలప్రోలు హరి రజితాన్ని సాధించాడు. ఈ విద్యార్థులను ఎంఈవో ఎస్.దామోదర్‌ప్రసాద్, కేఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, టేబుల్ టెన్నిస్ కోచ్ వి.సాంబమూర్తి, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు అభినందించారు.

బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయంగా ఉద్యమాలు

● సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

తల్లాడ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర పార్టీలతో కలిసి ప్రజా ఉద్యమాలు చేపట్టనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. శనివారం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలోని మహాలక్ష్మి కల్యాణ మండపం(చల్లారం గయ్యనగర్)లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శిగా ఐనాల రామలింగేశ్వరరావుతోపాటు 15మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. శీలం పకీరమ్మ, పులి కృష్ణయ్య, ఆదూరి జీవరత్నంల అధ్యక్షవర్గంగా జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, మోరంపూడి పాండురంగారావు, తాతా భాస్కర్‌రావు, కృష్ణార్జున్, మండల నాయకులు ఐనాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్‌రావు పాల్గొన్నారు.

ముదిగొండలో మిషన్ భగీరథ కార్మికుల ఆందోళన

ముదిగొండ, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం ముత్తారం మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద శనివారం తాగునీటి సరఫరాను నిలిపివేసి మిషన్ భగీరథ కార్మికులు ఆందోళన చేపట్టారు. తమకు ఏడునెలలుగా వేతనాలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు ఇవ్వకుండా బిల్లులు కాలేదని కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు ఆరోపించారు. తమకు వేతనాలతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మధు, సైదులు, వీరబాబు, నాగయ్య, అంజయ్య, శ్రీను పాల్గొన్నారు.

'ఇసుక తోలుకునేందుకు అనుమతించాలి'

మధిరటౌన్, అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): మధిర లోని వైరా నది నుంచి ఎడ్లబండ్లతో ఇసుక తోలుకోవటానికి అనుమతించాలని బండ్ల యజమానులు శనివారం మధిర తహసీల్దార్ కు వినతిపత్రం అందచేసారు. గత అనేక సంవత్సరాలుగా ఎడ్లబండ్ల తో ఇసుక తోలుకుంటూ జీవనం సాగిస్తున్నామని తాము స్థానికంగానే విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నామని అన్నారు. గత పది రోజులు నుంచి ఇసుక తోలకం నిలిపి వేయడంతో ఉపాధి కోల్పోయామని వాపోయారు. వెంటనే ఇసుక తోలుకునేందుకు అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, నాగరాజు, రాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి, నాయకత్వం వైపు యువత ఆలోచన చేయాలి

● వ్యక్తిత్వ వికాస నిపుణుడు అజిత్

సత్తుపల్లిరూరల్, అక్టోబరు26 (ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధి, నాయకత్వం వైపు యువత ఆలోచన చేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఆచార్య అజిత్ కోరారు. శనివారం మండలంలోని కొత్తూరులోని మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో వికసిత్ భారత్, అభివృద్ధి చెందుతున్న భారతదేశం అనే అంశాలపై బీటెక్, ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత ఎక్కువశాతం మొబైల్ ఫోన్, ఆన్‌లైన్‌లో సామాజిక మాధ్యమాలకు అంకితమై చదువు, జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల పట్ల వెనుకబడి పోతున్నారన్నారు. అనేక దేశాలలో నేటి యువత వ్యవసాయ, రక్షణ, శాస్త్ర, సాంకేతిక రంగాలలో అగ్రగామిగా పురోగమించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, ఇంజనీరింగ్ డీన్ డా.జాకీర్‌హుస్సేన్, ఐక్యూఏసీ క్వార్డినేటర్ డా.ఎంవీ.రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డ్ ఆఫీసర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

మధిరటౌన్,అక్టోబరు26(ఆంధ్రజ్యోతి): వనపర్తి జిల్లాలో వార్డ్ ఆఫీసర్‌పై దాడిని ప్రతి ఒక్కరు ఖండిస్తూ బాధ్యునిపై చర్యలు తీసుకోవాలని మధిర మునిసిపాలిటీకి చెందిన వార్డ్ ఆఫీసర్లు శనివారం మధిర మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విధి నిర్వహణలో అనేక ఒత్తిళ్లతో వార్డ్ ఆఫీసర్లు పని చేయాల్సి వస్తుందని ఇటువంటి సమయంలో కూడా బాధ్యతతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు రమేష్, వేణు, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వల్లాపురం-తూటికుంట్ల రోడ్డుకు భూమిపూజ



రోడ్డు భూమిపూజలో వల్లాపురం గ్రామస్థులు

వైరా, అక్టోబరు 26 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలోని వల్లాపురం గ్రామస్థుల చిరకాల వాంఛ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో నెరవేరుతుంది. దశాబ్దాలుగా వల్లాపురం గ్రామస్థులు కోరుకుంటున్న వల్లాపురం నుంచి తూటికుంట్ల రోడ్డు నిర్మాణానికి భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేయించారు. ఈ రోడ్డు నిర్మాణానికి శనివారం కాంట్రాక్టర్ వల్లాపురం గ్రామస్థులతో భూమిపూజ చేయించారు. మధిర నియోజకవర్గ పరిధిలో బోనకల్ మండలంలోని లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు వచ్చివెళ్లేందుకు సౌకర్యంగా అనేక రోడ్ల నిర్మాణానికి భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేయించారు. వాటిలో వల్లాపురం-తూటికుంట్ల రోడ్డుకు కూడా నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన వల్లాపురం గ్రామస్థులు డిప్యూటీ సీఎం భట్టికి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.